2024 కాదు.. 2023లోనే నా పెళ్లి అయింది: 8 లో..

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110

# కబురు

KABURU TELUGU DAILY

సంపుటి : 23 సంచిక : 04 | సోమవారం డిసెంబర్ 16 2024 | ఎడిటర్: శివకుమార్ గౌడ్ | పేజీలు 8 | వెల-5


## ఇదండీ..కబురు..




బేడీలు నాకేస్తున్నారేం?
నేను రైతును కాదు.. దొంగను!



## భూమిలేని పేదలకు శుభవార్త..

# ఈనెల 28 నుంచి అమల్లోకి మరో పథకం

**కబురు, ఖమ్మం:డిసెంబర్ 15**

భూమిలేని పేద కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీని ఈనెల 28 నుంచి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు.

దేశ స్వాతంత్ర్యం కోసం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు డిసెంబరు 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు రూ.6వేలు ఇస్తామని ప్రకటించారు. వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతు భరోసా డబ్బులు అందజేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి భారాస రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే భారాస నాయకులకు తెలుసన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల విస్తరణకోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయనుందని వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తలమానికంగా మూసీని అభివృద్ధి చేయడానికి మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామన్నారు.

**అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్**

అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్‌రోడ్, రీజినల్ రింగ్‌రోడ్ మధ్య ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు అందించబోతున్నాం. రాష్ట్ర అప్పులపై భారాస నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస పాలకులు ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆసుపత్రులు, ఉద్యోగుల జీపీఎఫ్, మిడ్ డే మీల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర బకాయిలు రూ.40,154 కోట్లు. పదేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భారాస ప్రభుత్వం రూ.7,11,911 కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపింది.రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి ఏడాదికి చెల్లించాల్సిన అప్పు రూ.6,400 కోట్లు ఉండగా, పదేళ్లలో భారాస చేసిన అప్పుల వల్ల ఏడాదికి రూ.66,782 కోట్లు చెల్లించే దుస్థితికి భారాస తీసుకెళ్లింది. సన్నాలపై క్వింటాకు ఇస్తున్న రూ.500 బోనస్ ద్వారా ప్రతి ఏకరాకు రూ.10వేల నుంచి 15వేల వరకు అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోంది. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి రైతులకు నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చుచేసింది" అని భట్టి విక్రమార్క వివరించారు.




2 లో

## కేసీఆర్ అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మరవరు..

### బహిరంగ లేఖలో మహేశ్‌కుమార్ గౌడ్

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 15**

భారాస అధినేత కేసీఆర్ కు టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ బహిరంగ లేఖ రాశారు. ఏడాదిలో 54 వేలకుపైగా ఉద్యోగాలను భర్తీ చేసినట్లు అందులో పేర్కొన్నారు. భారాస కుట్రలను తిప్పికొట్టి గ్రూప్ 1 పరీక్షలను నిర్వహించినట్లు చెప్పారు. ఖరీఫ్‌లో 153 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి తమ ప్రభుత్వ ఘనత అని చెప్పారు.



## నా ఫ్యామిలీని హత్య చేసేందుకు కుట్ర

### : విష్ణుపై ఫిర్యాదు చేసిన మనోజ్

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 15**

2 లో



## తెలంగాణ తిరోగమనం దిశగా పయనిస్తోంది

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 15**

కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో తిరోగమనం చెందుతోందని మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లపాటు కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన తెలంగాణ.. నేడు అనుభవ రాహిత్యం, అసమర్థ, అవినీతి పాలనలో అభివృద్ధిలో వెనకబడుతోందని విమర్శించారు. ఈమేరకు ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి రవాణా శాఖ ఆదాయాన్ని ఒక ప్రధాన సూచీగా పేర్కొన్న కేటీఆర్.. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాదు ఇతర భారీ వాహనాల అమ్మకాలు జరుగుతాయన్నారు.వాహనాల రిజిస్ట్రేషన్లు వృద్ధిని చూపిస్తాయని, కానీ తెలంగాణలో రిజిస్ట్రేషన్లు తగ్గి ఆదాయానికి గండిపడుతోందని అన్నారు. పొరుగున ఉన్న ఐదు రాష్ట్రాలు ఈ ఏడాది రవాణాశాఖ ఆదాయంలో 8% నుంచి 32% వృద్ధి నమోదు చేశాయని, తెలంగాణ మాత్రం గతేడాది కంటే తక్కువ వృద్ధి నమోదు చేసిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు ఇది అద్దంపడుతోందని అన్నారు. పాలన గాలికొదిలేసి.. కక్ష సాధింపు చర్యలకే సమయాన్ని కేటాయించడం వల్లే అభివృద్ధిలో రాష్ట్రం వెనకబడుతోందని కేటీఆర్ ఆరోపించారు.




## తెలంగాణకు 'ఎల్‌డీసీ ఎక్సలెన్స్' అవార్డు

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 15**

రాష్ట్రానికి జాతీయ స్థాయిలో గౌరవం దక్కింది. విద్యుత్ రంగంలో జాతీయ స్థాయిలో నిర్వహించే 'ఎల్‌డీసీ ఎక్సలెన్స్' అవార్డు దక్కింది. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో శనివారం హైలెవల్ నేషనల్ పవర్ సిస్టమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా 'ఎల్‌డీసీ ఎక్సలెన్స్' అవార్డు ప్రదానం కార్యక్రమం జరిగింది. కాగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఛైర్మన్ ఘన శ్యాంప్రసాద్, నేషనల్ లోడ్ డిస్పాచ్ సెంటర్ సీఎండీ నరసింహన్ చేతుల మీదుగా ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్ అవార్డును అందుకున్నారు. దేశంలోని ఆయా రాష్ట్రాలు పోటీలో నిలిచాయి. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబ్, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలను వెనక్కి నెట్టి మరీ ఈ అవార్డును తెలంగాణ దక్కించుకుంది. తెలంలగాణకు ఈ అవార్డు దక్కడంపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, విద్యుత్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా అభినందనలు తెలిపారు.

## సిద్దిపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేసి సభ పెడతాం




**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 15**

తెలంగాణ ఉద్యమ చరిత్రను ఒక పుస్తక రూపంగా తీసుకురాలేకపోయామని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో ప్రజాయుద్ధనౌక గద్దర్ సాహిత్య కార్యక్రమం జరిగింది. హరీశ్‌రావు పాల్గొని ప్రజా యుద్ధనౌక సాహిత్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభ పెట్టనున్నట్టు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి గద్దర్ అండగా నిలబడ్డారని, ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అనలేదు.. ఏ నాడూ అమరవీరులకు నివాళు లు అర్పించలేదన్నారు. గద్దర్ చరిత్రపై డాక్యుమెంటరీ తీస్తే తాను సహాయం చేస్తానని తెలిపారు. మలిదశ ఉద్యమంలో 'పొడుస్తున్న పొద్దు మీద' పాట ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. గద్దర్ పాట వంద ఉపన్యాసాలకు సమానమన్నారు.



## రాజ్యాంగాన్ని భాజపా ధ్వంసం చేస్తోంది

**కబురు, హైదరాబాద్ డిసెంబర్ 15**

02

తెలుగు దినపత్రిక RNI APTEL/1999/00110
కబురు
KABURU TELUGU DAILY

# సంపాదకీయం

## అర్జునా... ఫల్గుణా... పార్థా... కిరీటీ!

పిడుగులు పడే సమయంలో మన పూర్వీకులు అర్జునుడి పేరును తలుచుకునేవారు. ఆయనకున్న పది పేర్లనూ గటగటా చదివేస్తే ఆ పిడుగుల్ని అర్జునుడు ఆకాశంలోనే బంధిస్తాడని ఓ నమ్మకం. ప్రకృతి కురిపించే పిడుగుల భయం పోగొట్టడానికి ప్రజలకు ఈ అర్జున నామస్మరణ ఉపకరించింది. మరి మనం ఎన్నుకున్న ప్రభుత్వాలే పిడుగులు కురిపిస్తే... ఎవరి నామ స్మరణ చేయాలి? నరనారాయణులే ద్వాపర యుగంలో కృష్ణార్జునులుగా జన్మించారని పురాణాలు చెబుతున్నాయి. ఈ జంటలోని నరుడే అర్జునుడు. కనుక ఇప్పుడు కూడా నరుడే మనకు దిక్కు! పిడుగులు కురిపించే ప్రభుత్వాలను ఎదిరించే శక్తి ప్రజలకే ఉన్నది. తెలుగు రాష్ట్రాల్లో ఉన్న రెండు ప్రభుత్వాలు కూడా జనం మీద వరసగా పిడుగుల్ని కురిపిస్తున్నాయనే అభిప్రాయం బలపడుతున్నది. రెండింటి మధ్య కొంచెం తేడా ఉన్నది. తెలంగాణలోని రేవంత్ సర్కార్ సర్జికల్ స్ట్రయిక్స్ తరహాను ఆశ్రయిస్తుంటే, ఏపీలో ఉన్న బాబు సర్కార్ కార్పెట్ బాంబింగ్ నమూనాను ఎంచుకున్నది. నిన్నటి తాజా ఉదంతాలు ఈ తరహా ఆపరేషన్‌కు గట్టి ఉదాహరణలుగా చెప్పుకోవచ్చేమో! జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతులు సాధించిన మన తెలుగు నటుడు అల్లు అర్జున్‌ను అరెస్టు చేయడం టార్గెటెడ్ సర్జికల్ స్ట్రయిక్‌గానే చాలామంది భావిస్తున్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిన్న 'స్వర్ణాంధ్ర-2047' పేరుతో ఓ విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించారు. కార్పెట్ బాంబింగ్ పాతికేళ్ల కింద చంద్రబాబు ప్రకటించిన 'విజన్-2020'కి కొనసాగింపే 'స్వర్ణాంధ్ర-2047'. అంతేకాకుండా గతేడాది కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ప్రకటించిన 'వికసిత భారత్- 2047' పత్రానికి అనుబంధ పత్రంగా ఇది తయారైంది. ప్రపంచ బ్యాంకు ప్రవచించే అభివృద్ధి నమూనాకు నకళ్లు కావడమే ఈ పత్రాలన్నింటిలో ఉన్న ఉమ్మడి లక్షణం. ఈ నమూనా ఫలితంగా సాధించిన ఆర్థికాభివృద్ధి సమాజంలో అసమానతలను కనీవినీ ఎరుగనంత స్థాయిలో పెంచిందనేది ఒక వాస్తవం! ఆర్థికవృద్ధి లెక్కల్లో కనిపించింది. బహుళ అంతస్థుల భవంతుల్లో కనిపించింది. పెరుగుతున్న విమానయానాల్లో కనిపించింది. అదే సంద ర్భంలో చితికిపోతున్న బతుకుల్లో కూడా కనిపించింది. వేలాది మంది రైతులూ, చేతివృత్తిదారుల బలవన్మరణాలకు సాక్షి సంత కాలు పెట్టిన ఉరితాళ్లలో కూడా కనిపించింది. భారతీయ వ్యవసాయ రంగాన్ని, చేతివృత్తులను దారుణంగా దెబ్బతీసిన బ్రిటిష్ హయాంతో పోల్చినా కూడా 'విజన్%-%2020' తొలి ఐదారు సంవత్సరాల్లో ఈ రంగాల్లో ఎక్కువ ఆత్మహత్యలు జరిగాయి. మెజారిటీ ప్రజల ఆదాయా లను పెంచే చర్యలు తీసుకోకుండా వస్తు, సేవల లభ్యతను పెంచడాన్ని ప్రోత్సహించే ఆరిక విధానాలను అనుసరించడమే ఈ నియో లిబరల్ %-% ప్రపంచ బ్యాంకు ఆర్థిక మోడల్. దీన్నే 'సప్లై సైడ్ ఆఫ్ ఎకనామిక్స్' అంటారు. దీని కారణంగా గడచిన మూడు దశాబ్దాల్లో ఆర్థిక అసమానతలు విపరీతంగా పెరిగి పోయాయి. ఈ రకమైన ఆర్థిక ధోరణి ప్రమాదకర పరిణామాలకు దారి తీస్తుందని ఈమధ్యనే కేంద్ర ప్రభుత్వ చీఫ్ ఎకనామిక్ అడ్వ యిజర్ అనంత నాగేశ్వరన్ హెచ్చరించారు. నిఫ్టీలో లిస్టయ్యే టాప్ 500 కంపెనీల ఆదాయం గత పదిహేనేళ్లుగా పెరుగుతూనే ఉన్నది. కానీ ఆ సంస్థలు సిబ్బందిపైన చేసే ఖర్చు మాత్రం తగ్గిపోతున్నది. ఈ ధోరణి వల్ల మార్కెట్‌లో డిమాండ్ తగ్గి పోతుందనీ, ఫలితంగా పారిశ్రామికవేత్తలు కూడా నష్టపోవలసి వస్తుందనీ ఆయన చెప్పారు. ఈ ఆర్థిక మోడల్ పరిధిలోనే కొద్దిపాటి సర్దుబాటు చేసుకోవాలని పెట్టుబడిదారులకు ఆయన హితవు చెబుతున్నారు. ఇది ఎంతమంది చెవికెక్కుతుందో చూడాలి. జగన్‌మోహన్‌రెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమ యంలో డీబీటీ ద్వారా జనం చేతిలో డబ్బు పెట్టడం సత్ఫలి తాలనిచ్చింది. కోవిడ్ వంటి క్లిష్ట సమయంలో దేశమంతటా జీఎస్టీ వసూళ్లు తగ్గిపోగా ఏపీలో పెరుగుదల నమోదైంది. ఈ రకంగా డిమాండ్ సైడ్‌ను సిద్ధం చేయకుండా ప్రపంచ బ్యాంకు నమూనాను గుడ్డిగా అనుసరిస్తే కొద్దిమంది సంపద పోగేసుకుంటారే తప్ప ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం తథ్యం. చంద్రబాబు కొత్తగా ప్రకటించిన 'స్వర్ణాంధ్ర%-%2047' పత్రంలో కూడా విశాల ప్రజానీకపు కొనుగోలు శక్తిని పెంచే కార్యక్రమం ఒకటి కూడా లేదు. వట్టి పడికట్టు పదజాలం మాత్రమే ఉన్నది. 'సూపర్ సిక్స్' మేనిఫెస్టో కంటే మిన్నగా అరచేతిలో వైకుంఠాన్ని చంద్రబాబు సర్కార్ ఈ పత్రం ద్వారా చూపెట్టింది. 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ 2.4 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంటుందని రాసుకున్నారు. ఇది సువిశాలమైన బ్రెజిల్ దేశ ప్రస్తుత ఆర్థిక వ్యవస్థ కంటే ఎక్కువ. రెండు మెగా పోర్టులను నిర్మిస్తామని చెప్పారు. కానీ ఇప్పటికే జగన్‌మోహన్‌రెడ్డి నాలుగు పోర్టుల నిర్మాణం ప్రారంభించారని మాత్రం చెప్పలేదు. ఏఐ, డీప్ టెక్ సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా ఉపయోగిస్తామనే ఊకదంపుడు సరేసరి! రైతుల ఆదాయాలు పెంచుతూ, ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేస్తామని కూడా చెప్పారు. పనిలో పనిగా అప్పటికి నూరు శాతం అక్షరాస్యతను సాధిస్తామని కూడా చెప్పారు. ఈ నాలుగైదేళ్లలో నూరు శాతం అక్షరాస్యతను సాధించి, 2047 నాటికి నూరు శాతం డిజిటల్ లిటరసీని సాధిస్తే తప్ప ఈ డాక్యు మెంట్‌లోని గొప్పలు సాధ్యం కావు. పేదవర్గాల ప్రజలు నూటికి నూరు శాతం డిజిటల్ లిటరసీ సాధించగల విద్యావిధానానికి తాను వ్యతిరేకం కనుకనే అక్షరాస్యత రంగంలో తాబేలు నడకను ఎంచుకుని, మిగతా అంశాల్లో ఆకాశానికి నిచ్చెనలు వేశారనుకోవాలి. దేశంలో అత్యధిక ప్రజానీకం ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగం, చిన్న, సూక్ష్మ పరిశ్రమల్లోని వారిలో కొనుగోలు శక్తి పెరగకుండా వీరు చెప్పుకుంటున్న ఆర్థిక వ్యవస్థ ఎలా సాధ్యమవుతుంది? జగన్ ప్రభుత్వం అమలుచేసిన 'రైతు భరోసా'ను ఎగరగొట్టారు. ఉచిత పంటల బీమాను ఎత్తేశారు. కనీస మద్దతు ధర గురించి ఊసే లేదు. ఇవేమీ లేకుండా రైతుల ఆదాయాలు ఏ రకంగా పెరగగలవో వివరించే ప్రయత్నం ఎక్కడా చేయలేదు. టెక్నా లజీని విరివిగా వినియోగించడం వలన ఇప్పటికే వేల సంఖ్యలో ఉద్యోగాలు తగ్గిపోతున్నాయి. ఈ వైరుధ్యాన్ని ఎలా అధిగమించగలమన్న వివరణ జోలికి పోలేదు. 'నేను '95 మోడల్ చంద్రబాబున'ని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించుకున్నారు. అంటే ప్రపంచ బ్యాంకు పోస్టర్ బాయ్ మోడల్! పారిశ్రామికవేత్తలకూ, పెట్టుబడిదారులకూ వనరులన్నీ కట్టబెట్టాలి. ప్రోత్సాహకాలు, రాయితీలు ఇవ్వాలి. సామాన్య ప్రజలకు మాత్రం ఉచితంగా ఏదీ ఇవ్వకూడదు. సబ్సిడీలు ఇవ్వకూడదు. ఇది ప్రపంచ బ్యాంకు విధానం. సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ (ఎల్‌పీజీ) అనే మూడు సూత్రాలు దీని వేద మంత్రాలు. ప్రజల్లో చైతన్యం పెరుగు తున్నకొద్దీ సామాజిక పెన్షన్ల లాంటి ఒకటి రెండు విషయాల్లో కొద్దిగా మినహాయింపులు ఇచ్చారు. చంద్రబాబు 'సూపర్ సిక్స్' హామీల్లో ఏ ఒక్కదాన్నీ అమలుచేయకపోవడానికి కారణం ఆర్థిక పరిమితులు కాదు. ఆయన అవలంబించే ఆర్థిక సిద్ధాంతం అసలు కారణం. తెచ్చే అప్పులు అమరావతి కోసం, అంత ర్జాతీయ కాంట్రాక్టర్ల కోసం, అందులో కమిషన్ల కోసం ఖర్చు పెడతారే తప్ప సామాన్య ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు ఖర్చుపెట్టరు. 'స్వర్ణాంధ్ర%-%2047' పేద ప్రజలపై జరగబోయే కార్పెట్ బాంబింగ్ లాంటిది. ఇప్పటికే విద్యుత్ ఛార్జీల వాతలతో ప్రారంభమైంది. ఇకముందు అన్ని రంగాలకూ విస్తరించ నున్నది. రేవంత్ సర్కార్ సర్జికల్ స్ట్రయిక్స్!డాది కింద తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మీద జనం భారీగానే ఆశలు పెట్టుకున్నారు. హామీ ఇచ్చిన రైతు రుణమాఫీలో మూడింట రెండొంతుల మేరకు పూర్తి చేయగలిగారు. ఇంకా ఒక వంతు మిగిలే ఉన్నది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేశారు.

# కేసీఆర్ అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మరవరు..

మొదటిపేజీ తరువాయి

"మిగులు బడ్జెట్ రాష్ట్రాన్ని.. అప్పుతో మాకు అప్పగించింది వాస్తవం కాదా? ఉద్యమ సమయంలో ఇంటికో ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చాక మీ కుటుంబ సభ్యులకే ఉపాధి వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టు మీకు ఏటీఎంలా మారిందన్నది అక్షర సత్యం. 25 లక్షల రైతులకు రుణమాఫీ చేయడం గర్వంగా భావిస్తున్నాం. మూసీ పునరుజ్జీవంలో అవినీతి ఉందని కేటీఆర్ గగ్గోలు పెడుతున్నారు. మూసీ పునరుజ్జీవం డీపీఆర్ కోసం రూ.150 కోట్లే ఖర్చు చేశాం. మూసీ కోసం అదనంగా వ్యయం చేయలేదని మీరు గుర్తించాలి. రాష్ట్రానికి పదేళ్లు అధికారిక గీతం లేకుండా చేశారు. మా పాలనలో ప్రజలు ఆనందంగా ఉన్నారన్నది మీరు తెలుసుకోవాలి. కాంగ్రెస్ ప్రభుత్వంపై అవాకుల చెవాకులు మానుకోవాలి. ముఖ్యంగా కేటీఆర్ (%ఖు=%), హరీశ్‌రావు (%ఝుతీఅంష్ట్ర ఝశీ%), కవితను కేసీఆర్ అదుపులో పెట్టాలి. భారాస పదేళ్ల పాలనలో తెలంగాణ వెనుకబాటుకు గురైంది. తెలంగాణ భావోద్వేగంతో 2 సార్లు భారాస అధికారంలోకి వచ్చింది. పదేళ్ల గడీల పాలనలో ప్రజలకు కన్నీరు మిగిల్చారు. భారాస హయాంలో అవినీతికి అడ్డూఅదుపు లేకుండా పోయింది. ఓడిపోయినా మీ పార్టీ నేతల్లో మార్పు రాలేదు. కాంగ్రెస్‌కు అధికారం ఇవ్వడం ఓర్వలేక అసత్య ప్రచారాలు చేస్తున్నారు. తగిన సమయంలో ప్రజలు మీకు బుద్ధి చెప్తారు. దళితుడిని సీఎం చేస్తానని కేసీఆర్ మాట తప్పారు. నీళ్లు నిధులు, నియామకాల నినాదంతో రాష్ట్రం సాధించుకున్నాం. కేసీఆర్ పీఠం ఎక్కి మాయమాటలతో పాలన సాగించారు. అధికారం చేపట్టగానే కుటుంబ పాలన సాగించారు. రాష్ట్రాన్ని మీ కుటుంబ సభ్యుల కబంధ హస్తాల్లో బంధించారు. మీరు చేసిన అరాచకాన్ని ప్రజలు ఎప్పటికీ మరవరు" అని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు.

# రాజ్యాంగాన్ని భాజపా ధ్వంసం చేస్తోంది

మొదటిపేజీ తరువాయి

భారతీయులు విశ్వమానవులని, వారిని ఒక్కటిగా ఉంచగలిగింది మన రాజ్యాంగమేనని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. దానిని కాపాడు కోవడం మనందరి కర్తవ్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీనియర్ నాయకుడు అక్షయ కుమార్‌దత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి రాఘవులు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. " రాజ్యాంగంపై పార్లమెంటులో చర్చ జరుగుతున్న నేపథ్యంలో భాజపా, కాంగ్రెస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడితే, భాజపా రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోంది. ప్రపంచంలో ఎలక్టోరల్ డిక్టేటర్ షిప్ అనే కొత్త సంస్కృతి తెరపైకి వచ్చింది. ఒకే దేశం-ఒకే ఎన్నిక కూడా నియంతృత్వానికి దారి తీస్తుంది. రాజ్యాంగ లక్ష్యాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య వాదం, సామాజిక న్యాయం, సామ్యవాదాన్ని కాపాడాలి" అని రాఘవులు పేర్కొన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో అసమానతలు పెరిగాయని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల వ్యతిరేకత, సామ్యవాద భావనకు మద్దతు పెరుగుతోందని రాఘవులు తెలిపారు. అంతకుముందు దత్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సిఐటీయూ ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి. మాణిక్ రెడ్డి, ఎం. నరహరి, సి. కమల కుమారి, రాష్ట్ర నాయకులు సింహాచలం, కొండలరావు, పౌరస్పందన వేదిక కార్యదర్శి రాథేశ్యామ్, పద్మశ్రీ, టీఎస్ యుటీఎఫ్ జిల్లాల నాయకులు పలువురు ఉపాధ్యాయులు, దత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నా ఫ్యామిలీని హత్య చేసేందుకు కుట్ర

మొదటిపేజీ తరువాయి

మంచు ఫ్యామిలీలో మరోసారి విభేదాలు భగ్గుమన్నాయి. తన కుటుంబాన్ని హత్య చేసేందుకు సోదరుడు విష్ణు కుట్ర చేశాడని మనోజ్ పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. తన ఇంట్లోని జనరేటర్ లో చక్కెర కలిపిన డిజిల్ పోసి.. విద్యుత్ సరఫరాలో భయంకరమైన హెచ్చుతగ్గులు వచ్చేలా చేశారని ఫిర్యాదులో పేర్కొన్నాడు మనోజ్.మా అమ్మ, నా తొమ్మిది నెలల పాప, బంధువులు ఇంట్లో తీవ్ర ఇబ్బంది పడ్డారని.. నేను, నా భార్య ఇంట్లో లేని సమయంలో ఇలా చేశారని తెలిపారు. నా సోదరుడు విష్ణుతో పాటు ఆయన అనుచరులు కలిసి ఈ కుట్ర పన్నారని ఆరోపించాడు. నా తల్లి బర్త్ డే అడ్డం పెట్టుకొని ఇంట్లోకి వచ్చారని ఫిర్యాదులో పేర్కొన్నాడు. విష్ణు, అతడి అనుచరులపై దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోవాలని మనోజ్ పోలీసులను కోరాడు. తనకు తన కుటుంబానికి భద్రత కల్పించాలని మనోజ్ పోలీసులకు విజ్ఞప్తి చేశాడు. కాగా, గత 10 రోజులుగా మంచు ఫ్యామిలీలో గొడవలు జరుగుతోన్న విషయం తెలిసిందే. డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ శివారు జల్ పల్లిలోని మోహన్ బాబు నివాసం వద్ద చోటు హైడ్రామా చోటు చేసుకుంది. తండ్రి మోహన్ బాబు ఇంటికి ఆయన కుమారుడు మనోజ్ వెళ్లగా సిబ్బంది అడ్డుకున్నారు. దీంతో మనోజ్ గేట్లు తోసుకుని బలవంతంగా మోహన్ బాబు ఇంట్లోకి వెళ్లాడు. ఈ క్రమంలో మోహన్ బాబు నివాసం వద్ద హై టెన్షన్ నెలకొంది. ఈ పరిణామాలతో తీవ్ర ఆగ్రహానికి గురైన మోహన్ బాబు.. తన ఇంటి వద్ద జరుగుతోన్న పరిస్థితులను కవరేజ్ చేసేందుకు వచ్చిన జర్నలిస్టులపై భౌతిక దాడులకు దిగాడు. ఏకంగా జర్నలిస్టుల చేతిలో మైకును లాక్కునే వారిపైనే దాడి చేశాడు. ఫ్యామిలీ ఇష్యూ, మీడియాపై దాడి చేయడంతో రాచకొండ పోలీసులు మోహన్ బాబుపై సీరియస్ అయ్యారు. మంచు ఫ్యామిలీ లొల్లి మరింత ముదరటంతో విచారణకు హాజరు కావాలంటూ మంచు మోహన్ బాబు, మనోజ్, విష్ణుకు పోలీసులు నోటీసులు జారీ చేశారు. పోలీసుల ఆదేశాల మేరకు బుధవారం (డిసెంబర్ 11) మనోజ్, విష్ణు విచారణకు హాజరయ్యారు. అనారోగ్యం, కోర్టు మినహాయింపుతో మోహన్ బాబు పోలీసుల దర్యాప్తుకు హాజరు కాలేదు. మరోవైపు.. జర్నలిస్ట్ పై దాడి ఘటనపై మోహన్ బాబుపై పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే.

# తీవ్రమైన చలితో హైపోథెర్మియా వంటి వ్యాధులు.. వైద్యుల హెచ్చరిక

**తెలుగు రాష్ట్రాలపై చలిపులి..పంజా విసురుతోంది. ఉన్నట్లుండి ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో ప్రజలు గజ గజ వణికిపోతున్నారు. పెరిగిన చలి తీవ్రతతో ఇళ్ల నుంచి బయటకు రావాలంటేనే వణికిపోతున్నారు.**

**ఆదిలాబాద్‌లో కనిష్టంగా 6.2 డిగ్రీల ఉష్ణోగ్రత**

ఆదిలాబాద్‌లో కనిష్టంగా 6.2 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా..అల్లూరి జిల్లా మినుములూరులో 8 డిగ్రీల అత్యల్ప ఉష్ణోగ్రత రికార్డయింది. నిర్మల్‌లో 8.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత విపరీతంగా పెరిగింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లావ్యాప్తంగా సాధారణం కన్నా 5.5 డిగ్రీలు తక్కువగా ఉష్ణోగ్రత నమోదవుతున్నాయి. రానున్న రోజుల్లో కూడా చలి తీవ్రత కొనసాగే అవకాశం ఉంది. ఆదిలాబాద్, కుమ్రంభీమ్ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది..వాతావరణశాఖ. మరోవైపు మెదక్ జిల్లా గతంతో పోలిస్తే చలితీవ్రత పెరిగిందని చెబుతున్నారు..స్థానికులు. ఇక హైదరాబాద్ నగరంలోనూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



కొన్ని ప్రాంతాల్లో 14 డిగ్రీల సెల్సియస్‌కు తక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ముఖ్యంగా శివారు ప్రాంతాల్లో చలిపులి పంజా విసురుతోంది. రానున్న రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే ఛాన్స్ ఉందంటున్నారు..వాతావరణశాఖ అధికారులు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలు, వృద్ధులు జాగ్రత్తగా ఉండాలని..ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని చెబుతున్నారు.

**తీవ్రమైన చలితో హైపోథెర్మియా వంటి వ్యాధులు**

తీవ్రమైన చలితో హైపోథెర్మియా వంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. దీంతో గర్భిణిలు, చిన్నపిల్లలు, వృద్ధులు, శ్వాస సంబంధిత ఇబ్బందులు ఉన్నవాళ్లు అప్రమత్తంగా ఉండాలని చెబుతున్నారు వైద్యులు. చలి తీవ్రతతో ఇంట్లో కర్రలు, బొగ్గుల కుంపటి వెలగించడం వంటివి చేయవద్దని.. దీని వల్ల కార్బన్ మోనాక్సైడ్ ప్రభావంతో అనారోగ్య సమస్యలు వస్తాయని హెచ్చరిస్తున్నారు.
మరోవైపు అల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీలో భారీగా పెరిగింది చలి తీవ్రత. ఓవైపు దట్టంగా కురుస్తున్న పొగమంచు..మరోవైపు ఎముకలు కొరికే చలితో గిరిజనుల అవస్థలు పడుతున్నారు. ఇక ఈ పొగమంచులో ఏజెన్సీ అందాలను చూసేందుకు..భారీగా తరలివస్తున్నారు..పర్యాటకులు. స్థానికంగా టెంట్లు వేసుకొని చలిమంటలతో సేదతీరుతున్నారు. బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉండటంతో తెలుగురాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు కొద్దిగా పెరుగుతాయని అంచనా. అయితే, రాత్రి ఉష్ణోగ్రతలు మాత్రం మరింత తగ్గే అవకాశం ఉందని చెబుతున్నారు..వాతావరణ నిపుణులు. సో..బి అలర్ట్..!

# అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారు..? బండ్రు శోభారాణి

హైదరాబాద్:
హీరో అల్లు అర్జున్ ఏం ఘనకార్యం చేశారని అంత మంది వెళ్లి ఆయనను పరామర్శించారని రాష్ట్ర మహిళా కార్పొరేషన్ సహకార అభివృద్ధి చైర్మన్ బండ్రు శోభారాణి విమర్శించారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప 2 మూవీ విడుదల సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్?ను బండ్రు శోభారాణి, రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద ఆదివారం (డిసెంబర్ 15) పరామర్శించారు. ఈ సందర్భంగా శోభారాణి మీడియాతో మాట్లాడుతూ.. మేము ఈలలు వేసి.. చప్పట్లు కొడితేనే మీరు హీరోలు, సెలబ్రెటీ అయ్యారనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. అల్లు అర్జున్ ను పరామర్శిస్తున్న వారు.. అదే ఆయన సినిమా విడుదల సందర్భంగా తొక్కిసలాటలో గాయపడి ప్రాణపాయంలో ఉన్న బాలుడిని ఎందుకు పరామర్శించి మద్దతుగా నిలవట్లేదని ప్రశ్నించారు. మీకు ఒక న్యాయం.. వీళ్లకు మరో న్యాయమా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రీ తేజ కుటుంబానికి తోడుగా ఉంటామని భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరేళ్ల శారద మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో తొక్కిసలాటలో గాయపడ్డ బాలుడు శ్రీ తేజ్ ను పరామర్శించామని తెలిపారు. శ్రీ తేజ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చామన్నారు. బాధిత కుటుంబం సహాయం కోరితే ప్రభుత్వం తరుఫున తప్పకుండా ఆదుకుంటామని అన్నారు. తొక్కిసలాట ఘటనపై ప్రభుత్వం చట్టప్రకారమే చర్యలు తీసుకుందని.. అందులో ఎలాంటి కక్ష సాధింపు చర్యలు లేవని ఆమె స్పష్టం చేశారు. కాగా, పుష్ప 2 మూవీ ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో హీరో అల్లు అర్జున్ ను చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

# కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం





– పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్...

కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :
రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి.జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న తీరును నిశితంగా పరిశీలించారు. నిబంధనలు పక్కాగా పాటిస్తున్నారా లేదా అన్నది గమనించి పలు సూచనలు చేశారు.కమిషన్ మార్గదర్శకాలను పాటిస్తూ,సాఫీగా పరీక్షలు నిర్వహించాలని అన్నారు.ఆదివారం ఉదయం సెషన్ లో జరిగిన పరీక్షకు జిల్లాలో మొత్తం 19,855 మంది అభ్యర్థులకు గాను,9070 మంది హాజరు కాగా,10,785 మంది గైర్హాజరు అయ్యారని వివరించారు.ఆది,సోమవారాలలో ఉదయం,మధ్యాహ్నం చొప్పున మొత్తం నాలుగు సెషన్లలో జరిగే గ్రూప్-2 పరీక్షలు ప్రశాంత వాతావరణంలో,పకడ్బందీగా జరిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని కలెక్టర్ వెల్లడించారు.

## నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన పోచారం, కాసుల



కబురు న్యూస్ బాన్సువాడ, డిసెంబర్ 15



బీర్కూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామ శివారులోని వెంకటేశ్వర ఆలయాన్ని ఆదివారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రైస్ మిల్ అసోసియేషన్ సభ్యుల సహకారంతో దేవస్థానంలో ఏర్పాటు చేసిన నిత్య అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోచారం శంభు రెడ్డి, కృష్ణారెడ్డి, రైస్ మిల్ అసోసియేషన్ నాయకులు సంతోష్ గుప్తా, నాగులగామా వెంకన్న గుప్తా, హన్మండ్లూ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ఇబ్రహీంపేట్ లో ఘనంగా దత్త జయంతి వేడుకలు





కబురు న్యూస్ బాన్సువాడ డిసెంబర్ 15

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామంలో దత్త జయంతిని పురస్కరించుకొని కల్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో ఉన్న దత్తాత్రేయ ఆలయంలో వేద పండితులు గోవింద్ శర్మ అర్చకత్వంలో ప్రత్యేక పూజలు నిర్వహించి దత్తాత్రేయుని మహిమలపై భక్తులకు వివరించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉద్దేర హన్మాండ్లు, నాగ్లూరి శ్రీనివాస్ గుప్తా, శ్రీనివాస్, వెంకటేష్, శివకుమార్, భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు బహుమతులు అందజేసిన నూర్ కమిటీ సభ్యులు



కబురు న్యూస్ బాన్సువాడ, డిసెంబర్ 15
బాన్సువాడ పట్టణంలోని ఇస్లాంపురా కాలనీలో జమాత్ మస్జిద్ -ఏ- నూర్ కమిటీ ఆధ్వర్యంలో సభాయి తాలీమ్ చదువుతున్న చిన్న పిల్లలకు ఆదివారం వాటర్ బాటిల్ లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మస్జిద్ -ఏ-నూర్ కమిటీ మత పెద్దలు మహేబూబ్, అసిఫ్,ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ ఇషాక్,కార్యదర్శి అబ్దుల్ రజాక్ ,సభ్యులు సయ్యద్ అత్తర్ హష్మీ,,తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపానికి మరమ్మత్తులు చేయిస్తా... బిజెపి నాయకులు కోనేరు శశాంక్

– ఘన స్వాగతం పలికిన భాజపా శ్రేణులు




కబురు న్యూస్ బాన్సువాడ డిసెంబర్ 15
బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన ఎన్నారై కోనేరు శశాంక్ ఇటీవల జిల్లా బిజెపి అధ్యక్షురాలు అరుణాతార సమక్షంలో బిజెపి పార్టీలో చేరి తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన సందర్భంగా బాన్సువాడ పట్టణ శివారులోని కోయగుట్ట చౌరస్తాలో భాజపా శ్రేణులు ఎన్నారై కోనేరు శశాంక్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కోనేరు శశాంక్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అమరవీరుల స్తూపం పెచ్చులు ఊడి దీనస్థితిలో చూసి చలించిపోయి 15 రోజుల్లో అమరవీరుల స్థూపానికి మరమ్మత్తులు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో అమరవీరులు తమ ప్రాణాలర్పించి అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. కొయ్యగుట్ట నుండి ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కోనేరు శశాంక్ ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి శంకర్ గౌడ్, సీనియర్ నాయకులు కోణాల గంగారెడ్డి, పార్టీ మండలాల అధ్యక్షులు దత్తపురం సాయిబాబా, హరికృష్ణ, సున్నం సాయిలు, శంకర్,, అశ్విన్, శివశంకర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆయేషా ట్రస్ట్ ఆధ్వర్యంలో నీటి సౌకర్యం...

కబురు న్యూస్, బోధన్ డిసెంబర్ 15..



బోధన్ పట్టణంలోని 24వ వార్డు హనుమాన్ టేక్డిలో అయేషా ట్రస్ట్ ఆధ్వర్యంలో నీటి సౌకర్యం కల్పించారు. హనుమాన్ టేక్డి కాలనీ ప్రజలకు నీటి ఎద్దడి తలెత్తకుండా ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ పార్టీ బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ సతీమణి అయేషా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ అయేషా ఫాతిమా ఆదివారం కాలానీలో బోర్ వేయించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సుధారాణి రవీందర్ యాదవ్, హనుమాన్ టేక్డి ప్రజలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## డా.బిఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్న నీరడి రవి...




కబురు న్యూస్,బోధన్ డిసెంబర్15..
మాల మహానాడు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి నీరడి రవి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు 2024 అందుకున్నారు. దేశ రాజధాని ఢిల్లీ నగరంలోని ఆంధ్ర అసోసియేషన్ ఆడిటోరియంలో నిర్వహించిన 17వ నేషనల్ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మాల మహానాడు నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఎస్సి,ఎస్టీ హక్కుల పరిరక్షణ కమిటీ బోధన్ డివిజన్ ఉపాధ్యక్షులు నీరడి రవి బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధాకృష్ణ, జాతీయ ప్రధాన కార్యదర్శి డా.యు సుబ్రమనియన్ చేతుల మీదుగా అంబేద్కర్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఎస్సి,ఎస్టీ, బిసీ, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో ప్రతి యేటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, కవులకు, రచయితలకు, స్వచ్ఛంద సంస్థలకు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అవార్డులను అందజేస్తున్నట్లు రవి పేర్కొన్నారు. జాతీయ అవార్డు అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. దేశంలోని 27 రాష్ట్రాల నుండి సుమారుగా వెయ్యి మంది డెలిగేట్స్ ఈ కార్యక్రమానికి హాజరైనట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ రాష్ట్ర అధ్యక్షులు మన్వీర్ సింగ్ పర్సియ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యమ్.యమ్.గౌతమ్ తదితరులు ఉన్నారు.

## మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలి..



కబురు న్యూస్ బిచ్కుంద, డిసెంబర్ 15
బిచ్కుంద మండల కేంద్రంలో సోమవారం జరిగే మున్నూరు కాపుల ఆత్మీయ సమ్మేళనాన్ని రాజకీయ పార్టీలకు పతీతంగా విజయవంతం చేయాలని మున్నూరు కాపు సంఘ నాయకులు ప్రదీప్ పటేల్, అస్పత్వార్ వినోద్ తెలిపారు. జిల్లా అధ్యక్షులతోపాటు, మున్నూరు కాపు సంఘ నాయకులను సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, మున్నూరు కాపులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ప్రభుత్వాలు మారిన విశ్రాంత ఉద్యోగుల తలరాతలు మారలేదు... శంకర్

కబురు న్యూస్ బాన్సువాడ, డిసెంబర్ 15



రాష్ట్రంలో ప్రభుత్వం మారిన ఆర్టీసీ ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు తలరాతలు మారలేదని విశ్రాంత ఉద్యోగుల డివిజన్ కార్యదర్శి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో, ఆర్టీసీకి కాసుల వర్షం కురుస్తు బస్టాండ్లు ప్రయాణికులతో కళకళలాడుతున్నాయని, ఆర్టీసీ లోగోలు, నాయకులు మారిన ఆర్టీసీ ఉద్యోగుల తర్వాత మాత్రం మారడం లేదన్నది నిజమన్నారు. ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన 2017 సంవత్సరం పే స్కేల్, ఏరియర్స్ డ్యూటీలో ఉన్న కార్మికులకు చెల్లించి విశ్రాంత ఉద్యోగులకు చెల్లించకపోవడంతో విశ్రాంత ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు రావాల్సిన బకాయిలను చెల్లించి వారిని ఆదుకోవాలన్నారు.

కబురు
KABURU TELUGU DAILY





## ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు...

కబురు న్యూస్,బోధన్ డిసెంబర్ 15..
బోధన్ పట్టణంలో దత్తాత్రేయ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం దత్త జయంతి పురస్కరించుకొని వేకువ జాము నుండి భక్తులు బోధన్ పట్టణంలోని గంజ్ రోడ్ లో గల షిరిడీ సాయిబాబా మందిరంలోని దత్తాత్రేయ స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మనోజ్ వేద మంత్రోచ్చారాణాల నడుమ ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ అశోక్ కులకర్ణి, వెంకటేశం, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ర్యాంకు సాధించిన ప్రేమ్ కుమార్ ను సత్కరించిన ఉద్యోగులు



కబురు న్యూస్ బాన్సువాడ, డిసెంబర్ 15

బాన్సువాడ మండలంలోని మొగలాన్ పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని దుంకుడు మోరి తండాకు చెందిన సభావత్ ప్రేమ్ కుమార్ ఇటీవల విడుదలైన ఆల్ ఇండియా ఎకనామిక్స్ సర్వీస్ అధికారిగా ఎంపికైనందుకు ఆదివారం ఉద్యోగులు ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. గ్రామీణ స్థాయి నుండి ఐ ఈ ఎస్ అధికారిగా ఎంపికవ్వడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సుంఖ్యా నాయక్, శ్రీరామ్, రాజు హరిలాల్,రాజు, సంగ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుని కుమారుడి వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే



కబురు న్యూస్, బాన్సువాడ డిసెంబర్ 15

బాన్సువాడ మండలంలోని ఇబ్రహీంపేట్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మలేపు వెంకట్ రెడ్డి కుమారుడి వివాహానికి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమశేఖర్ రావు,భాస్కర్ రెడ్డి,డిసిసిబి డైరెక్టర్ కమలాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మంత్రి ఆంజవ్వ గణేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను గౌడ్,బండి

## గ్రూప్-2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జీ పోలీస్ కమీషనర్



కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :

గ్రూప్- 2 మొదటి సేషన్స్ పరీక్ష నేపద్యంలో పరీక్ష కేంద్రాలను నిజామాబాద్ ఇంచార్జీ పోలీస్ కమీషనర్ సి. హెచ్. సింధూశర్మ ఆద్వర్యంలో పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న సిబ్బందికి పలుసూచనలు చేశారు. 63 పరీక్షా కేంద్రాలలో ప్రశాంతంగా ఈ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ను అమలు చేస్తూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి, అదనపు పోలీస్ కమీషనర్ ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, ఎ.సి.పిలు సి.ఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# బాపూజీ వచనలయానికి అభివృద్ధి కి సహకరించాలి

### - ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కలిసిన నూతన కమిటీ...





కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :

బాపూజీ వచనలయానికి అభివృద్ధి కి సహకరించాలని రూరల్ శాసనసభ్యులు భూపతిరెడ్డి ని, ఉర్దూ అకాడమీ చేర్మెన్ తాహేర్ బిన్ హందన్ ను బాపూజీ వచనలయ అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం నేతృత్వంలో ఆదివారం నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలసి సన్మానించారు ఈ సందర్భంగా రూరల్ శాసనసభ్యులు మాట్లాడుతూ బాపూజీ వచనలయానికి పూర్వ వైభవం తీసుకురావలన్నారు ఎంతో మంది విద్యార్థులు బాపూజీ వచనలయం లో చదువుకొని ఉన్నత స్థాయి లో ఉన్నారన్నారు. విద్యార్థుల కు అన్నిరకాల బుక్స్ అందుబాటులో ఉంచాలని కమిటీ సభ్యులకు కోరారు. విద్యార్థుల భవిష్యత్తు అలోచించి మెరుగైన వసతులు కల్పించి వారికీ మీరంతా ఉన్నత రంఘం లో ఉండానికి ప్రోత్సహించాలని కోరారు. ఉర్దూ అకాడమి చేర్మెన్ తాహేర్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కల్గిన బాపూజీ వచనలయానికి నగర ప్రజలు,ప్రజా ప్రతినిధులు అభివృద్ధి కి సహకరించాలని పిలుపునిచ్చారు. నూతన కమిటీ వారు అభివృద్ధి కి అడుగులేస్తూ త్వరలోనే నూతన భవనాన్ని పూర్తి చేసి నూతన సౌకర్యాలతో కూడిన లైబ్రరి ని అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గడ్డం భక్తవత్సలం మాట్లాడుతూ లైబ్రరిని అన్ని రకాల నూతన టెక్నాలజీ తో విద్యార్థుల కు అందుబాటులో వచనలయాన్ని అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమం లో కార్యదర్శి మీసాల సుధాకర్ రావు,కోశాధికారి బి. గంగాధర్ రావు,ఉపాధ్యక్షులు భవంతి దేవిదాస్,సంయుక్త కార్యదర్శి సాంబయ్య,సభ్యులు లక్కం రెడ్డి, జగన్,ఆమంద్ విజయ్,పుల్గం హనుమండ్లు,అరేట్టి లక్ష్మి నారాయణ,గందరి మహిపాల్ రెడ్డి,ప్రతాప్ రుద్ర,గోవింద్ ప్రసాద్ జవర్ పాటి అనిల్ రెడ్డి,మహ్మద్ ఖాయ్యుం,తదితరులు పాల్గొన్నారు.

# బాపూజి వచనలయం పాలకవర్గం ఎన్నికలలో అక్రమాలు జరిగాయి

### - బాపూజీ వచనాలే వచనాలయ పరిరక్షణ సమితి నేతలు




కబురు న్యూస్,నిజామాబాద్, డిసెంబర్ 15 :
బాపూజీ వచనాలయం పాలకవర్గం ఎన్నికలు అసెంబ్లి ఎన్నికలను తలపించాయని,లిక్కర్ కాంట్రాక్టర్లు విచ్చలవిడిగా అనేక అక్రమాలకు పాల్పడ్డారని ఒకే ఇంట్లో 20 ఓట్లు ఇంకో ఇంట్లో 10 ఓట్ల లెక్కన దొంగ ఓట్లు నమోదు చేశారని బాపూజీ వచనాలయం పరిరక్షణ సమితి నేతలు ఆరోపించారు. నిజామాబాద్ ప్రెస్ క్లబ్ లో బాపూజీ వచనాలయ పరిరక్షణ సమితి కన్వీనర్ కోనేరు సాయికుమార్ అధ్యక్షతన ఆదివారం జరిగిన ఈ సమావేశంలో సిపిఎం పార్టీ కార్యదర్శి రమేష్ బాబు,సిసిఐ జిల్లా కార్యదర్శి ఓమయ్య, సిపిఐఎంల్ న్యూ డేమోక్రసీ శివ లు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో జిల్లా కేంద్రం నడిబొడ్డులో ఉన్నాయి వచనాలయన్నీ కాపాడుకోవడం మనందరి బాధ్యత అన్నారు. వచనాలయంలో వీరు అక్రమాలకు పాల్పడుతున్నారని వీరికి వ్యతిరేకంగా పోరాటంలో ప్రతి కార్యక్రమంలో కలిసి పోరాడుతాం అన్నారు. గతంలో దోమకొండ సంస్థానం నుండి విలువైన పుస్తకాలను ఈ యొక్క బాపూజీ వచనాలయానికి దానంగా ఇవ్వడం జరిగిందని అవి దాదాపు 30?వేల పుస్తకాలుగా ఉంటాయని తెలిసిందని అన్నారు.ఇంత విలువైన ఈ బాపూజీ వచనాలయ కొంతమంది తమ గుప్పెట్లో పెట్టుకోవడానికి ఎందుకు ఇంత అష్ట కష్టాలు పడుతూ ఎన్నికల్లో ఇతరులు పోటీ చేయించకుండా ఐదు సంవత్సరాలు మూడు సంవత్సరాలు అంటూ నిబంధనలు ఎందుకు పెడుతున్నారు దీని వెనుక మతలవేందో ప్రజలకు తెలియజేయడంలో పరిరక్షణ సమితి చేసే పోరాటంలో మేం కూడా భాగం పంచుకుంటామని తెలిపారు. పౌర హక్కుల సంఘం నాయకులు ప్రముఖ న్యాయవాది ఆల్గోట్ రవీందర్ మాట్లాడుతూ ప్రజలు ఇంతవరకు ఈ బాపూజీ వచనాలయం లో ఏం జరుగుతుందో తెలియదని కానీ ఎన్నిక ద్వారా ప్రజలకు పట్టణ ప్రజలకు వాస్తవాలు కొన్ని బయటకు వస్తున్నాయని పూర్తి వాస్తవాలు బయటకు రప్పించి ఈ వచనాలయాన్ని పేద ప్రజలకు పేద విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం వెళ్లే వారికి ఉపయోగపడేటట్లు చేయాలనిఅన్నారు. పిడిఎస్ యూ విద్యార్థి నాయకుడు గణేష్ మాట్లాడుతూ గతంలో ఖలీల్ వాడి గ్రౌండ్ కోసం విద్యార్థులు సిటిజన్స్ కమిటీ కోలేరు సాయికుమార్ నాయకత్వంలో పోరాడిందని ఇప్పుడు కూడా ఈ బాపూజీ వచనాల కోసం స్థలం కోసం అవినీతిపరులకు వ్యతిరేకంగా కబ్జాదారులకు వ్యతిరేకంగా విద్యార్థులం అండగా ఉంటామని తెలిపారు.

# అపర శక్తి..అపర దయామయి వారాహి మాత

### - వారాహి మాత దేవాలయ నిర్మాణ అంకురార్పణ వృక్షోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...







కబురు న్యూస్,ఇందూరు పట్టణం,డిసెంబర్ 15 :

అపర శక్తి అపర దయామయి వారాహి మాత అని నిజామాబాద్ లో శ్రీ వారాహి మాత దేవాలయం అంకురార్పణ చేయడం సంతోషం అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్
అన్నారు.ఆదివారం నగరంలోని అమ్మ నగర్ అమ్మ వెంచర్ లో నూతనంగా శ్రీ వారాహి మాత దేవాలయం అంకురార్పణ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.అంతరం వృక్షోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,అపర శక్తి అపర దయామయి అయిన వారాహి మాత ఆలయము నిజామాబాద్ నగరంలో మొట్టమొదటి ఆలయం కాబోతోందని అన్నారు.ఈ ఆలయ ప్రాంగణానికి సహకరించిన అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు అధ్యక్షులు నరేష్ కు,కమిటీ సభ్యులందరికీ ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆలయ నిర్మాణం సంకల్పము అమ్మవారి అనుగ్రహము ఈ ఆలయ నిర్మాణానికి ముందుకు వచ్చినటువంటి మా ఆప్త మిత్రుడు మంచాల జ్ఞానేందర్ స్వామి ప్రత్యేకమైన ధన్యవాదాలు అని,వారాహి మాత అమ్మవారి ఆలయం ఇందూరు నగరంలోనే ప్రత్యేక ఆలయంగా పేరుంది.భక్తులకు కొంగు బంగారంగా నిలవాలన్నారు.ఫిబ్రవరి 10 వ తేదీన శ్రీ హంపి పీఠాధిపతి చేతులమీదుగా భూమి పూజ కార్యక్రమము జరుగుతుందని గుర్తు చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అమ్మ వెంచర్ కమిటీ సభ్యులు,హార్ట్ ఫుల్ యువర్ వాకింగ్ టీం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను ప్రారంభించిన ధన్ పాల్



కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :

నగరంలోని ఖలీల్ వాడిలో గల విశ్రాంతి ఉద్యోగుల భవనంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం వారు నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల క్రీడా పోటీలను నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రారంభించారు.ఈ సందర్భంగా ధన్ పాల్ మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో విశ్రాంత ఉద్యోగుల పాత్ర కీలకమైందన్నారు.వారు అందించిన సేవలను కొనియాడారు. విశ్రాంతి ఉద్యోగుల క్రీడా పోటీల ద్వారా మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహర్ బిన్,జిల్లా అధ్యక్షులు మామిడ్యాల రవీందర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భోజ గౌడ్,బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతన్ కార్ లక్ష్మి నారాయణ,రిటైర్డ్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# హైందవ సంస్కృతిలో దత్త జయంతికి ప్రత్యేక స్థానం

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్...**

**కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :**





హైందవ సంస్కృతిలో దత్త జయంతికి ప్రత్యేక స్థానం ఉందని అందుకే దేశవ్యాప్తంగా ఈ జయంతిని హిందువులంతా ఏకతాటిపై నిలిచి వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. ఆదివారం దత్త పౌర్ణమి జయంతిని పురస్కరించుకొని నగరంలోని వినాయక్ నగర్ సద్గురు దామము ధార్మిక సేవా సంస్థ దత్తాత్రేయ ని ఆలయంలో దత్త జయంతి వేడుకలు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, శాశ్వత చైర్మన్ ఇప్పకాయల హరిదాసు స్వామీజీ ఆధ్వర్యంలో దత్త జయంతి ఉత్సవాలు కన్నుల పండుగగా జరిగాయి. ఉదయం ఏడు గంటలకు గోపూజ, గౌరీ, గణపతి పూజ, స్వస్తి పుణ్యాహవాచనం, రుత్విక్ వర్ణం, మండపారాధన, కలసస్థాపన లతో ప్రారంభమై అభిషేకం, దత్త యజ్ఞము, కుంకుమార్చన, డోలారోహణం, మహా అన్నదాన కార్యక్రమం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో గురుని యొక్క ప్రాధాన్యత, చెడు సంస్కృతిని పాలద్రోలాడానికి ఆ దత్తాత్రేయుడు మానవ అవతారంలో త్రిమూర్తి స్వరూపుడిగా ఎంతోమంది ని ఉద్ధరించారని ఆయన అన్నారు. భారతదేశంలో కుటుంబ వ్యవస్థ ఎంతో గొప్పదని కుటుంబ వ్యవస్థను ఆ పరమశివుడు ద్వారా మనము నేర్చుకోవచ్చని ఆయన అన్నారు. అనంతరం అర్బన్ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా సంతాన పలం కోసం హరిదాస్ స్వామీజీ భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో సామాజిక సమరసత వేదిక తెలంగాణ కన్వీనర్ అప్పల ప్రసాద్, కార్పొరేటర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# మాదిగలు ఐక్యమత్యంతో వర్గీకరణ కోసం కలిసి పోరాడుదాం..



**కబురు న్యూస్, బాన్సువాడ, డిసెంబర్ 15**

బాన్సువాడ మండల కేంద్రంలోని రోడ్డు భవనాల అతిథి గృహంలో ఏర్పాటు చేసిన ఎమ్మార్పీఎస్ నాయకుల సమావేశంలో జిల్లా పర్యవేక్షకులు మంథని సామ్యూల్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారంగా ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలు కోసం మాదిగలు ఉపకులాలు మరో పోరాటానికి సిద్ధం కావాల్సిన అవసరం ఉందన్నారు.లక్ష డప్పులతో జనవరి 27న మాదిగల మరో దండోరా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు, వర్గీకరణ కోసం ఐక్యమత్యంతో కలిసి పోరాడుదామన్నారు.ఈ కార్యక్రమంలో బాలరాజు,డాకయ్య, పోశిరాం,సతీష్, రమేష్, గంగాధర్, రవి,సాయి తదితరులు పాల్గొన్నారు

# యువి హోటల్ మేనేజ్ మెంట్ ఆఫ్ కాలేజ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :**




జిల్లా కేంద్రంలోని గంగాస్తాన్ ఫేస్ -1లో యువి హోటల్ మేనేజ్ మెంట్ ఆఫ్ కాలేజ్ ను ఆదివారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైనా లాంటి పెద్ద దేశాలు వివిధ వ్యాపార వాణిజ్య సమూహాలతో పాటు హోటళ్లకు కూడా అంతే ప్రత్యేక స్థానం కల్పిస్తారని అందుకే అక్కడ హోటళ్లకు ఆదరణ ఎక్కువగా ఉంటుందన్నారు.హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు పూర్తి చేసిన వారు విదేశాలతో పాటు మనదేశంలో కూడా స్వతహాగా హోటల్లో నెలకొల్పి ఆహార ప్రియులను ఆకర్షిస్తున్నారన్నారు. హోటల్ మేనేజ్మెంట్ కోర్సులు ఇదివరకు హైదరాబాద్ లాంటి పెద్ద పెద్ద నగరాలకే పరిమితమై ఉండేదని కానీ ప్రస్తుతం నిజాంబాద్ నగరంకు కూడా ఇక్కడున్న నిరుద్యోగులకు హోటల్ మేనేజ్మెంట్ కోర్సులను అందివ్వడానికి నిర్వాహకులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. యు వి కాలేజ్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ నిర్వాహకుడు సుజన్ కుమార్ భవిష్యత్తులో హోటల్ మేనేజ్మెంట్ ఆఫ్ కాలేజీ రంగంలో మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే ఇందులో చదివే విద్యార్థులు ఆయా కోర్సులను శ్రద్ధగా నేర్చుకుని కళాశాలకు,జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హుందాన్,డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి,మాజీ జెడ్పి చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి జిల్లాస్థాయి సీఎం క్రీడా పోటీలు

**కబురు న్యూస్,నిజామాబాద్ స్పోర్ట్స్,డిసెంబర్ 15 :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు గ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం సీఎం కప్-2024 క్రీడాకారులకు పోటీలను నిర్వహించడం జరుగుతుందనీ జిల్లా డివైస్ ఓ ముత్తన్న ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు గ్రామపంచాయతి స్థాయి,మండల స్థాయి, జిల్లా స్థాయి,రాష్ట్ర స్థాయిలలో నిర్వహించడం జరుగుతుందనీ తెలియజేశారు.ఇందులో బాగంగా ఈ నెల16 నుంచి 21 వరకు జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతుందనీ,16న క్రీడా పోటీల ప్రారంభ సభ స్థానిక ఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్, నిజామాబాద్ నందు ఉదయం 10.00 గం.లకు ప్రారంభించడం జరుగుతుందనీ తెలిపారు.21న మ.03.00 గం.లకు ముగింపు కార్యక్రమము నిర్వహించనున్నట్లు తెలిపారు.మండల స్థాయి నందు విజేతలుగా నిలిచిన ఎంపికైన వారు తేది: 16 న ఉదయం 9.00 గం.లకు ఓల్డ్ కలెక్టర్ గ్రౌండ్ నందు రిపోర్ట్ చేయలని కోరారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన / ఎంపికైన వారిని రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పంపనున్నట్లు తెలియజేశారు.ఈ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు www.cmcup2024.telangana.gov.in అనే వెబ్ పోర్టల్ ద్వారా తప్పక నమోదు చేసుకోవాలని కోరారు. చెస్ క్రీడాకారులు చెస్ బోర్డ్స్ ను తమ వెంట తీసుకురావాలని కోరారు.

# అభాగ్యురాలికి ఆశ్రయం కల్పించిన ఆత్మీయ నిలయం

**కబురు న్యూస్,భీంగల్,డిసెంబర్ 15 :**



మోర్తాడ్ గ్రామానికి చెందిన మహిళ అనారోగ్యంతో బాధపడుతూ తనకంటూ ఎవరు లేకపోవడంతో రామన్నపేట మాజీ సర్పంచ్ నవీన్ ఫౌండేషన్ డైరెక్టర్ అంకం జ్యోతికి సమాచారం అందించగా మహిళకు అండగా ఉంటామని పోచంపాడులోని ఆత్మీయ నిలయం వృద్ధాశ్రమంలో మహిళను చేర్పించారు. ఈ కార్యక్రమంలో పద్మ, అనూష తదితరులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 17న ఆశ వర్కర్స్ బస్సు యాత్ర ను జయప్రదం చేయండి

**- సిఐటియు జిల్లా గౌరవ అధ్యక్షురాలు జ్యోతి**

**కబురు న్యూస్, ధర్మారం డిసెంబర్ 14:**

డిసెంబర్ 17 న ఆశ వర్కర్లు చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా సిఐటియు గౌరవ అధ్యక్షురాలు జ్యోతి అన్నారు.ఈ సందర్భంగా నంది మేడారం లో ఆశ కార్యకర్తలతో కలిసి కరపత్రాలు విడుదల చేశారు. ఆశాలకు రాష్ట్ర ప్రభుత్వం 18 వేలా వేతనం నిర్ణయించాలని పిఎఫ్ ,ఈఎస్ఐ ,ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని ,పని బారం తగ్గించాలని తదితర డిమాండ్స్ సాధనకై తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న పెద్దపల్లి జిల్లా కేంద్రానికి బస్సు యాత్ర వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ఆశ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పెద్దపల్లి జిల్లా కమిటీ పిలుపునిస్తుందని తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (%ఎఱబ%)జిల్లా గౌరవ అధ్యక్షురాలు జి.జ్యోతి మాట్లాడుతూ :బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు 18 వేలా వేతనం నిర్ణయించాలని,వారికి సౌకర్యం , ఉద్యోగ భద్రత కల్పించాలని పని భారం తగ్గించాలని ప్రభుత్వన్ని కోరిన స్పందించకపోవడంతోనే రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం వెట్టి చాకిరి చేయించుకుంటుందని జాబ్ చార్ట్ కూడా లేదని సర్వేలు చేంజ్ చేయిస్తున్నప్పటికీ ఎటువంటి పారితోషకం చెల్లించడం లేదని అన్నారు. మరో పోరాటానికి ఆశ వర్కర్లు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సామంతుల స్వప్న,మంజుల,సుజాత,సంధ్య,రజిత,తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు





**కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :**

డిసెంబర్ 17 పెన్షనర్స్ దినోత్సవం సందర్భంగా ఆల్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్ద ఎత్తున ఆటల పోటీలను నిర్వహించారు. పురుషులకు మల్లు స్వరాజ్యం ట్రస్ట్ భవన్ నందు మహిళలకు సి ఎస్ ఐ చర్చి కాంపౌండ్ నందు ఆదివారం జరిగిన ఆటల పోటీలను జిల్లా గౌరవాధ్యక్షులు శాస్త్రుల దత్తాత్రేయ రావు ప్రారంభించారు .చర్చి కాంపౌండ్ లోమహిళల కోసం జరిగిన ఆటల పోటీలను ఉపాధి శిక్షణ శాఖ మాజీ జిల్లా అధికారి డి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. స్కిల్ గేమ్స్ అయిన ఇండియన్ టాగ్ ,బకెట్ అండ్ బాల్,వాటర్ కాయన్,పాసింగ్ బాల్,లూడో,ఫాస్ట్ వాకింగ్,చెస్ తదితర పోటీలను దిగ్విజంగా నిర్వహించి విజేతలను ప్రకటించారు. మహిళలలో క్రీస్తు కుమారి,స్వర్ణలత,పద్మలత,పద్మ కుమారి గెలుపొందారు. రిటైర్డ్ ఉద్యోగులు హమీరుద్దీన్,లక్ష్మీనారాయణ,సాయి రెడ్డి,అంసోజీ రావు, మేఘారాం, మధుసూదన్,కాలింగ్ బాస్కెట్లో,రాధాకృష్ణ తదితరులు గెలుపు పొందారు. హమీరుద్దీన్, ల క్ష్మీనారాయణ,సాయి రెడ్డి,అంసోజీ రావు,మేఘారాం,మధుసూదన్,కాలింగ్ బాస్కెట్లో రాధాకృష్ణ తదితరులు గెలుపు పొందారు.

# బెస్ట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు అందుకున్న



**- ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మీ...**

**కబురు న్యూస్,నిజామాబాద్,డిసెంబర్ 15 :**

సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ నిర్వహించిన బెస్ట్ ఆఫ్ ద ఇయర్ అవార్డు కార్యక్రమం హైదరాబాద్ లో ఆదివారం నిర్వహించారు. కలం స్నేహం ఆధ్వర్యంలో వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమాన్ గోపాల్ ఆచార్య అధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్య క్రమంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన డొంకేశ్వర్ మండలం తొండాకూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సి హెచ్. వరలక్ష్మి చిత్రస్నేహం అంతర్జాల సమూహంలో ఈ యేడాది 300పైగా చిత్రాలు వేసి బెస్ట్ ఫైవ్ ఆఫ్ ద ఇయర్ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును ముఖ్య అతిథి ప్రముఖ ప్రొడ్యూసర్ ఎర్రోజు వెంకటాచారి చేతుల మీదుగా అందుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి.

**కబురు న్యూస్, గన్నేరువరం 15**

మండలంలోని రాజీవ్ రహదారి గుండ్లపల్లి స్టేజి వద్ద ఉదయం ఏడు గంటలకు ప్రధాన రహదారిని దాటుతున్న ఓ వ్యక్తిని హైదరాబాదు నుండి కరీంనగర్ వెళ్తున్న టాటా సుమో గోల్డ్ వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడగా చికిత్స నిమిత్తం అతనిని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించ గా అతడు మృతి చెందినట్లు ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు. మృతుని ఊరు పేరు తెలియదని సుమారు 30 సంవత్సరాల వయసు కలిగి ఉంటాడని ఫోటో ఆధారంగా ఇతనిని ఎవరైనా గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

# కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం

**కబురు న్యూస్, సంగారెడ్డి ప్రతినిధి:**

తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా నిర్వహిస్తున్న గ్రూప్-2 పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల నడుమ ఆదివారం ప్రారంభం అయ్యాయి. జిల్లా కేంద్రంలోని సెంటెంతోని, పయనీర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా క్రాంతి వల్లూరు, ఎమ్మెన్నార్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ లు ఆకస్మికంగా తనిఖీ చేశారు.

# నరేంద్ర మోడీ ఆశయాలకు అనుగుణంగా, గ్రామాలలో బిజెపి జెండా ఎగరవేస్తాం







**- బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్**

**కబురు న్యూస్, జమ్మికుంట డిసెంబర్ 15.....**
భారతీయ జనతా పార్టీ జమ్మికుంట మండల శాఖ ఆధ్వర్యంలో అత్యధిక సభ్యత నమోదు చేసి పోలింగ్ బూత్ కమిటీలు నియామకం లో భాగంగా జమ్మికుంట మండలంలోని మాచనపల్లి పెద్దంపల్లి గ్రామాలలో బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. బిజెపి పోలింగ్ బూతు అధ్యక్షులుగా 1)191-పొల్సాని సంపత్ రావు
2)192-గాండ్ల శ్రీనివాస్
3)193-వీర్ల సాంబమూర్తి
4)195-కేశిరెడ్డి రాజిరెడ్డి
ను మండల ఎన్నికల అధికారి అలుగువెల్లి సమ్మిరెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, జమ్మికుంట మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు దొంతరవీణ రమేష్ యాదవ్, గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పైండ్ల మోహన్ రెడ్డి, వనమాల, బండారి బాలచందర్, పుట్టాల మల్లేష్, బండారి బాలరాజు, బండారి తిరుపతి, వేల్పుల మల్లేష్, బండారి రమేష్, బాల్ రెడ్డి, తిప్పారావు సురేష్, తిరుపతి రెడ్డి, రామ్ రెడ్డి సమక్షంలో కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆకుల రాజేందర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పథకాలు లను ప్రజలకు వివరిస్తూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలని అందుకు అనుగుణంగా కార్యకర్తలు కష్టపడి పనిచేసి బిజెపి అభ్యర్థుల గెలుపు కృషి చేయాలని అన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**- విద్యార్థులు సేవాభావం కలిగి ఉండాలి.. పాఠశాల వ్యవస్థాపకులు పూజారి సాంబయ్య**





**కబురు న్యూస్, జమ్మికుంట డిసెంబర్ 15....**
శ్రీ సరస్వతి శిశు మందిర్ జమ్మికుంట పాఠశాలలో 1985 1986 విద్యా సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు తన చదువుకున్న పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం అనే కార్యక్రమం నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీ సరస్వతి శిశు మందిర్ వ్యవస్థాపక ప్రధాన చార్యులు పూజారి సాంబయ్య శ్రీ విద్యారణ ఆవాస గురుకుల విద్యాలయం సమితి అధ్యక్షులు డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి , విద్యాపీఠ కార్యదర్శి తేల రాజమౌళి మాట్లాడుతూ మన విద్యార్థులు దేశ విదేశాల్లో స్థిరపడ్డారని వాళ్లు సేవా భావంతో మన ధర్మాన్ని, సంస్కృతిని కాపాడే విధంగా పనిచేస్తున్నారని , అలాంటి పూర్వ విద్యార్థులు మన విద్యాసంస్థలు కాపాడే విధంగా కృషి చేస్తున్నారని పై వారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సమితి అధ్యక్ష కార్యదర్శులు ఆవాల రాజారెడ్డి ,ఆకుల రాజేందర్ ప్రపంచకారిణి అధ్యక్ష కార్యదర్శులు శీలం శ్రీనివాస్ , దాసరి రవీందర్ , కమిటీ సభ్యులు కేతుపల్లి మాధవరెడ్డి, బాదం రమేష్, బుర్ర శివయ్య, మంతెన శ్రీమన్నారాయణ, శీల జయప్రకాష్, గర్రెపల్లి నిరుపమ పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్ ఆచార్యులు పూర్వ విద్యార్థులు పుల్లూరు శ్రీనివాస్, బొల్లం మనోహర్, అయితే చంద్రమౌళి, కెవివి వరప్రసాద్, చెట్ల కిరణ్, కంశెట్టి రమేష్, పొనగంటి రమ, భూపతి చంద్రకళ అనేక మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# ఎస్సీ రిజర్వేషన్ అడ్డుకునే మాలలను బహిష్కరిస్తాం- మాదిగల ఐక్య వేదిక.....






**కబురు న్యూస్, హుజురాబాద్ డిసెంబర్ 15....**
ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ మరియు మాదిగల సమగ్ర అభివృద్ధి కోసం మాదిగల తక్షణ కర్తవ్యం అనే అంశం పైనలి ఈరోజున మాదిగల ఐక్య వేదిక వేదిక ద్వారా మధువని గార్డెన్స్ లో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది మాదిగ జాతి కి ఏం కావాలో ఏం అన్యాయం జరుగుతుందో అని మాదిగ జాతి సోదరులు విశ్లేషణ చేసుకోవడం జరిగింది ఈ సభ ద్వారా అందాల్సిన రాజ్యాంగ ఫలాలు అందరికీ అందాలనీ అందరూ ఆకాంక్షించారు ఈ రౌండ్ టేబుల్ సమావేశం ద్వారా మూడు ముఖ్యమైన తీర్మానాలు చేయడం జరిగింది...కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు వివేక్,కెఆర్ నాగరాజు రేంజర్ల రాజేష్ లను దళిత సమాజం మరియు మాదిగ సమాజం నుండి బహిష్కరణ మాలలు యస్సి రిజర్వేషన్ పై వైఖరి మార్చుకోకుంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో మాదిగలను ఓట్లు అడగకూడదు మీమ్మల్ని మా మాదిగలు ఓట్లు అడగరు (3)మాదిగలు ఏం పార్టీ లో ఉన్న పార్టీలకు అతీతంగా గెలిపించాలి..ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన యస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్ సభ నిర్వాహకులు తిప్పారపు సంపత్ సభాధ్యక్షులు రుద్రారపు రాంచందర్ మారపెల్లి శ్రీనివాస్ మాదిగ మహిళా విభాగం సోదరి ఆకినపెల్లి శీరీష మిడిదొడ్డి శ్రీనివాస్ కొండ్ర నరేష్ మొలుగూరి పూర్ణచందర్ పర్లపెల్లి రమేష్ మిడిదొడ్డి రాజు ఏర్ర రవీందర్ ఏర్ర రమేశ్ బోరగాల రాజయ్య సతీష్ మోరె మధు టేకుల శ్రావణ్ కొలుగూరి కిరణ్ మోలుగూరి ప్రభాకర్ వేల్పుల రత్నం బొడ్డు సంజీవ్ వేల్పుల విజయ్ ఏర్ర నాగరాజు అడ్వకేట్ మొలుగూరి సదయ్య తునికి సమ్మయ్య మిడిదోడ్డి స్వామి మునిగాల మధు మేకల రవీందర్ రవీతేజ ఎర్ర శ్రీధర్ ఆరపెల్లి ఎల్లయ్య లంకదాసరి కళ్యాణ్ శనిగరపు భాస్కర్ తదితరులు పాల్గొన్నడం జరిగింది

# స్వీయ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్న ఆదర్శ రైతు..

**కబురు న్యూస్, :శంకరపట్నం డిసెంబర్,15**



ఆయనో రైతు.. తాను పుట్టి పెరిగిన హైదరాబాద్ లోనే కాక అమెరికా లాంటి అగ్రరాజ్యంలో వేల ఎకరాల్లో వ్యవసాయం చేసి ఎందరో రైతులకు ఆదర్శంగా నిలిచారు.వృద్ధాప్యం మీద పడటంతో తన విగ్రహాన్ని స్వయంగా ఆవిష్కరించుకొని వార్తల్లో వ్యక్తిగా నిలిచారు. ఆయనే కళ్లెం నరసింహారెడ్డి... ఆదివారం హైదరాబాద్ మొయినాబాద్ లో జరిగిన ఈ విగ్రహావిష్కరణ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. హైదరాబాదులోని కొయ్యడ గ్రామంలో 1937 దసరా రోజున కళ్లెం రాజిరెడ్డి పెంటమ్మ దంపతులకు జన్మించారు కళ్ళెం నరసింహారెడ్డి..చిన్నతనం నుండి వ్యవసాయంపై సహజంగానే ఆసక్తి పెంచుకున్న ఆయన అప్పట్లోనే ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడమే కాకుండా 1975లో అమెరికా వెళ్లారు.. అక్కడ కూడా దాదాపుగా 30 ఏళ్లపాటు వేరు,వేరు రాష్ట్రాల్లోని ఐదు వేల ఎకరాల్లో వ్యవసాయం చేసి స్థానికుల దృష్టిని ఆకర్షించారు.అక్కడి ప్రభుత్వ నుండి పలు ప్రశంసలు పొందారు. ఇక 2005లో స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత తన పేరిట చిలుకూరు బాలాజీ సన్నిధిలో విశాల వ్యవసాయ క్షేత్రం ఏర్పాటుచేశారు. పలు సాంస్కృతిక సంఘాలకు తోడ్పాటు అందిస్తూ వచ్చారు. వయసు మీద పడటంతో తన గుర్తుగా ఉండాలని స్వయంగా విగ్రహాన్ని తయారు చేయించుకుని తనక్షేత్రంలోనే ఆవిష్కరించారు.. అది కూడా పండగలా కార్యక్రమాన్ని నిర్వహించారు. అటు కోలాటాలు, ఇటు సాంప్రదాయ ఒగ్గు కళాకారుల నృత్యాలతో కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా తన స్వీయ విగ్రహాన్ని ఆవిష్కరించుకున్నారు. వ్యవసాయం పట్ల ఉన్న అమితాసక్తే తనను ఇప్పటివరకు ముందుకు నడిపించిందని, మరోవైపు సామాజిక సేవ వైపు ఉరికొల్పిందని ఆయన అంటున్నారు.

# బస్సు నే క్లాక్ రూమ్ గా మార్చిన కాలేజ్





**కబురు న్యూస్, రంగారెడ్డి జిల్లా డిసెంబర్ 15**
రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మంగళపల్లి లో సివిఆర్ ఇంజనీరింగ్ కాలేజ్లో గ్రూప్ 2 పరీక్షలు జరుగుతున్న సందర్భంలో కాలేజీ యాజమాన్యం అభ్యర్థుల నుండి మొబైల్ ఫోన్లు, బ్యాగులు ఇతర విలువైన సామాగ్రిని భద్రపరచుట కొరకు ఒక గదిని కేటాయించవలెను, కానీ ఎలాంటి సౌకర్యము కల్పించకుండా పరీక్షలు రాయడానికి వచ్చిన అభ్యర్థుల నుండి ఫోన్లు,బ్యాగులు ఇతర విలువైన వస్తువులు భద్రపరచుడుకు ఒక్కొక్కటికి 40 రూపాయలు వసూలు చేస్తూ ఆ యొక్క సామాగ్రిని కాలేజీకి సంబంధించిన బస్సులలో భద్రపరుచుచున్నారు. ఇదేమిటి అని అభ్యర్థులు కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నిస్తే దురుసుగా సమాధానం ఇస్తూ మా ఇష్టం ఇలాగే చేస్తాము, మీ ఇష్టం ఉన్నవారికి చెప్పుకోండి అని నిర్లక్ష్యపు సమాధానం చెప్తున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. గవర్నమెంట్ వారు కాలేజీకి నిధులు ఇవ్వడం లేదని అందుకే మేము రూమ్ కేటాయించడం లేదని చెప్పడం జరిగినది.

# బాల్య మిత్రుల ఐదవ వార్షికోత్సవ సమ్మేళనం.......



**కబురు న్యూస్, జమ్మికుంట డిసెంబర్ 15....**
జమ్మికుంట జడ్పీ ఉన్నత పాఠశాల పదవ తరగతి (1983- 84 బ్యాచ్ ) బాల్యమిత్రుల వార్షిక సమ్మేళనాన్ని ఇల్లందకుంట మండల కేంద్రంలో నిర్వహించారు. పదవ తరగతి చదువుకొని 40 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంలో, కలుసుకున్న బాల్య మిత్రులు ఆటపాటలతో గడిపారు. గత స్మృతులను గుర్తు చేసుకున్నారు.ఐదు సంవత్సరాలలో బాల్య మిత్రుల సేవా సమితి ఆధ్వర్యంలో కరోనా సమయంలో ఆహార పొట్లాల పంపిణీ,ఇల్లంతకుంట రామాలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని,సామాజిక కార్యక్రమాలను మున్ముందు నిర్వహించేందుకు నిర్ణయించుకున్నామని బాల్యమిత్రుల సేవా సమితి సమావేశంలో నిర్ణయించారు. సమ్మేళనంలో నూతన బాల్యమిత్రుల సేవాసమితి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు . కన్వీనర్ గా ముకిరాల సంపత్ రావు కోకన్వీనర్ గా మంద వెంకటరెడ్డి కోశాధికారిగా గుండా సురేందర్. ఆర్గనైజర్ గా బత్తిని సాంబయ్య , వట్టపల్లి ప్రకాష్ మరియు వాసుదేవరెడ్డి ,గౌరవ సలహాదారుడుగా గుడిమల్ల బలరాం సహాయ సలహాదారుడుగా రావికంటి అశోక్ వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# విటీసి లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు.



**కబురు న్యూస్, రామగిరి ప్రతినిధి డిసెంబర్ 15**
సింగరేణి వ్యాప్తంగా ఈనెల 9 నుండి 21 వరకు నిర్వహిస్తున్న 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలను పురస్కరించుకొని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని విటిసి ని భద్రతా తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి, సభ్యులు పర్యటించారు. వారికి ముందుగా విటిసి అధికారులు, ఉద్యోగులు ఘన స్వాగతం పలికారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో తనిఖీ బృందం కన్వీనర్ కోటిరెడ్డి మాట్లాడుతూ సింగరేణి సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ముందుగా విటిసి శిక్షణ నుంచే భద్రత, క్రమశిక్షణ పై అవగాహణ కల్పించడం జరుగుతుందని, అనుక్షణం భద్రతాతో విధులు నిర్వహించాలని అన్నారు.తదుపరి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విటిసిలో నేర్పినటువంటి భద్రతా నియమాలను పాటిస్తూ, అందరం కలిసికట్టుగా పనిచేస్తూ సింగరేణి సంస్థను ప్రమాద రహిత సంస్థగా తీర్చిదిద్దాలని అన్నారు. అనంతరం తనిఖీ బృందం సంబంధిత రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో ఎస్వోటుజియం బండి సత్యనారాయణ, మేనేజర్ సుర్జిత్, ఎస్ఈ ఎ.శ్రీనివాస్, తనిఖీ బృందం సభ్యులు వి.ఎస్.ఇందా, జ్ఞాన సంబంధన్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# రణవీర్ & శ్రేయస్ స్పోర్ట్స్ స్టూడియో లో తైక్వాండో బెల్ట్ అవార్డు కార్యక్రమం

కబురు న్యూస్, మల్కాజిగిరి మండల ప్రతినిధి.

కౌకూర్ లోని రణవీర్ & శ్రేయస్ స్పోర్ట్స్ స్టూడియోలో గ్రాండ్ మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో రణవీర్ తైక్వాండో అకాడమీ విద్యార్థులు బెల్ట్ మరియు సర్టిఫికేట్ లను అందుకున్నారు. ఇటీవల జరిగిన తైక్వాండో బెల్ట్ పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు బెల్ట్ మరియు సర్టిఫికేట్ లను గ్రాండ్ మాస్టర్ రమేష్ చేతుల మీదుగా అందజేయబడ్డాయి. అవ్ని - యెల్లో,ధ్రువ-యెల్లో 1, మాన్య - గ్రీన్, షనయ - గ్రీన్, ఆర్నా - యెల్లో 1, ప్రహర్ష్ - గ్రీన్, హిమేష్ - బ్లూ, కుశల్ - బ్లూ, భవిక - గ్రీన్, వరేన్య - గ్రీన్, ప్రియాంష్ - గ్రీన్ బెల్టులను అందుకన్నారు. ఈ సందర్భంగా మాస్టర్ రమేష్



మాట్లాడుతూ ఇప్పుడున్న సమాజంలో ప్రతి ఒక్కరు తైక్వాండో నేర్చుకోవాలని, కౌకూర్ లో రణవీర్ & శ్రేయస్ స్పోర్ట్స్ స్టూడియోను ప్రారంభించినందుకు చాలా మంచి రెస్పాన్స్ వస్తుందని తెలిపారు. అలాగే స్పోర్ట్స్ స్టూడియోలో తైక్వాండో, కరాటే, డాన్స్, యోగా, జుంబా ఫిట్‌నెస్ బ్యాచ్‌లు కూడా ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. ఆసక్తి గలవారు 8885551847 కి సంప్రదించవచ్చునీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డిపల్లి లో ఉచిత వైద్య శిబిరం..

- ఆదిత్య సేవా అభ్యుదయ ఆర్ఎంపి ల అసోసియేషన్ వీణవంక.



కబురు న్యూస్, వీణవంక, డిసెంబర్ 15.
ఆదిత్య సేవా అభ్యుదయ ఆర్ఎంపి పి.ఎం.పి వీణవంక మండల అసోసియేషన్.. ఆధ్వర్యంలో ఎంఎన్ఆర్ హాస్పిటల్ సహకారంతో ఆదివారం వీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీణవంక ఎస్సై తోట తిరుపతి విచ్చేసి , ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో 250 మంది రోగులకు, వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ ఎల్లారెడ్డి ఆర్.ఎం.పి పిఎంపి యూనియన్ అధ్యక్షులు కంకణాల శ్యాంసుందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మార్క అంజిబాబు గౌడ్,రాజేష్, గ్రామీణ వైద్యులు, రోగులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడిగా పోతరవేన సతీష్ యాదవ్ ఎన్నిక...

- ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ ఇంచార్జ్ ప్రణవ్ బాబు..

కబురు న్యూస్,వీణవంక, డిసెంబర్ 15.
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఎలక్షన్లో భాగంగా, వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామ బీసీ ముద్దుబిడ్డ పోతరవేన సతీష్ కుమార్ మండల ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం యూత్ నాయకులను ఉద్దేశించి ప్రణవ్ బాబు మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీలో మండలంలో యూత్ లో చురుగ్గా పనిచేసే కాంగ్రెస్ పార్టీని గ్రామ గ్రామాన మీ యూత్ ద్వారానే గ్రామంలో గడపగడపకు మన పథకాలను తీసుకువెళ్లాలని అలాగే రాబోయే మండల బాడీ ఎలక్షన్లో చురుగ్గా పాల్గొని యువతకే అవకాశం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాహుల్,ఉపాధ్యక్షులు ధర్మముల శ్రీకాంత్,మద్దుల ప్రశాంత్, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# లస్మక్క పల్లి అభివృద్ధి కోసం ప్రణవ్ బాబు కు వినతిపత్రం అందజేత..

- గ్రామ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్..

కబురు న్యూస్,వీణవంక, డిసెంబర్ 15.
వీణవంక మండలం లస్మక్కపల్లి గ్రామంలో త్రాగునీరు కోసమే మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు డ్రైనేజీల సమస్య ఉందని, పనులు త్వరగా పూర్తి చేయాలని, గ్రామ యువ నాయకులు మద్దుల ప్రశాంత్ పటేల్ ఆదివారం హుజురాబాద్ ఇన్చార్జి వొడితల ప్రణవ్ బాబు ని మర్యాదపూర్వకంగా కలుసుకొని, గ్రామ అభివృద్ధికి సహకరించాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు మద్దుల ప్రశాంత్, నర్సింగాపూర్ యువ నాయకులు పోతరవేన సతీష్ కుమార్,కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# మొదటిరోజు ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 2 పరీక్ష

కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 15
తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ నిర్వహిస్తున్న గ్రూప్ 2 పరీక్షలు మొదటి రోజు ప్రశాంతంగా ముగిసాయి. మండల కేంద్రంలోని జేఎన్టీయూలో ఆదివారం ఉదయం 932మంది అభ్యర్థులకు 492 మంది హాజరు కాగా 440 మంది గైర్హాజరయ్యారు. ముగ్గురు అభ్యర్థులు నిర్ణీత సమయానికి హాజరు కాకపోవడంతో లోపలికి అనుమతించలేదు . అనంతరం మధ్యాహ్నం జరిగిన పరీక్షల్లో 932 మందికి 489 హాజరయ్యారని, 443 మంది హాజరు కాలేదని కళాశాల ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్ రెడ్డి వెల్లడించారు. ఏడుగురు అంగవైకల్య అభ్యర్థుల పరీక్షను సహాయకులతో వ్రాయించినట్లు వెల్లడించారు. జేఎన్టీయూ వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు తలెత్తకుండా మంథని సీఐ బి.రాజు, రామగిరి ఎస్సై చంద్రకుమార్ బందోబస్తు నిర్వహించారు.




# హిసామోద్దిన్ సేవలు పలువురికి ఆదర్శం..

- సీఎం కప్ క్రీడాకారులకు టీ షర్ట్స్ పంపిణీ..

కబురు న్యూస్, :శంకరపట్నం డిసెంబర్ 15
మహమ్మద్ హిసామోద్దిన్ సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ హిసామో ద్దీన్ సేవలను ఆదివారం కొనియాడారు. కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకర పట్నం మండలం కేశవపట్నం జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడాకారులకు సొంత ఖర్చులతో యూత్ కాంగ్రెస్ శంకరపట్నం మాజీ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ నాయకులు సేవా భావంతో సీఎం కప్ క్రీడా పోటీలలో



పాల్గొనే క్రీడాకారులకు టీ షర్టులను అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బసవయ్య గౌడ్ మాట్లాడుతూ సీఎం కప్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు హిసామోద్దిన్ సొంత ఖర్చులతో క్రీడాకారులకు టీ షర్ట్ లను అందజేయడం అభినందనీయమని ఆయన సేవలు పలువురికి ఆదర్శంగా నిలుస్తాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బండారి తిరుపతి, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు గాజుల శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ మానకొండూర్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు మొహమ్మద్ షారుక్, కేశవపట్నం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొలంగూరి సదానందం, మహమ్మద్ చాంద్ పాషా, వోంగోజు సంపత్, కొత్తపల్లి రవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టా భూమిలో అక్రమ షెడ్డు నిర్మాణం

- మరో ఇంటి నంబర్తో విద్యుత్ కనెక్షన్ పొందిన వైనం....
- అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్న విద్యుత్ అధికారులు
- హైకోర్టు స్టే ఆర్డర్ ను సైతం లెక్క చేయడం లేదు....
- భూ యజమాని విజ్ఞప్తులను సైతం పట్టించుకోని వైనం...



కబురు న్యూస్, కరీంనగర్ జిల్లా 15 డిసెంబర్
కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కొత్తపల్లి గ్రామంలో ఇక్కడ గొట్టె.ప్రేమావతి అనే మహిళకు సర్వే నంబర్ 467 లో రెండు గుంటల భూమి కలదు. ఈ భూమికి సంబంధించి అన్ని పత్రాలు సక్రమంగా ఉన్నాయి.. అయితే ఈ భూమిపై కన్నేసిన పల్లపు ఉమా, పల్లపు తిరుపతి, గుంచ్కరి ప్రకాష్, గుంచ్కరి పూజిత అనే వ్యక్తులు భూ యజమాని లేని సమయంలో ఆ స్థలంలో ఒక రేకుల షెడ్డు అర్ధరాత్రి పూట నిర్మాణం చేశారు. ఈ నిర్మాణానికి ఎలాంటి అనుమతులు కానీ పత్రాలు కానీ లేవు, విషయం తెలుసుకున్న భూ యజమాని వారికి సంబంధించిన భూమి ఇతర వ్యక్తులకు అన్యాక్రాంతం అయిందని



తమకు న్యాయం చేయాలని కోరుతూ సంబంధిత పోలీసు స్టేషన్లో, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగినది. కానీ ఎలాంటి న్యాయం జరగకపోవడంతో ఉన్నత న్యాయస్థానం అయిన తెలంగాణ హైకోర్టును ఆశ్రయించడం జరిగినది, దీనిపై విచారించిన న్యాయస్థానం భూ యజమానికి స్టే ఆర్డర్ ఇవ్వడం జరిగినది. ఇది ఇలా ఉండగా విద్యుత్ శాఖ అధికారులు అక్రమ నిర్మాణ షెడ్డు కు విద్యుత్ మీటర్ బిగించడం జరిగినది, ఆక్రమణదారులు వేరే ఇంటి నంబరను క్రోడీకరిస్తూ విద్యుత్ కనెక్షన్ దరఖాస్తు చేసుకున్నారు, ఈ దరఖాస్తు ఆధారంగా విద్యుత్ అధికారులు కనెక్షన్ జారీ చేయడం జరిగినది. దీనిపైన మండల రెవెన్యూ అధికారులు మరియు మున్సిపాలిటీ అధికారులు సమగ్ర విచారణ చేసి అట్టి నిర్మాణం తొలగించవలెనని భూ యజమాని కోరుతున్నారు.

# రాజ్యసభ సభ్యులు (ఎంపీ)గా టైగర్ ఆర్ కృష్ణయ్య ఏకగ్రీవం!

- భాజాపా కు కృతజ్ఞతలు తెలిపిన
- జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్....

కబురు న్యూస్, కరీంనగర్ డిసెంబర్ 15.....
జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు టైగర్ ఆర్ కృష్ణయ్య రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనా సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీకి బీసీ కుల సంఘాలు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసి విద్యారంగంలో రాజకీయ రంగంలో ఎన్నో మార్పులు చేర్పుల కోసం



పోరాటం చేసి స్కాలర్షిప్ కోసం హాస్టళ్ల కోసం బీసీలకు గురుకుల పాఠశాలలు కోసం అదేవిధంగా రాజకీయంగా బీసీలకు ప్రత్యేక రిజర్వేషన్ కొరకై మరియు విద్యార్థుల స్కాలర్షిప్ కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి బీసీలకు అండ ఉండి ఏ ప్రభుత్వం వచ్చినా నిలదీసి అడిగి బీసీల తరఫున పోరాటాలు చేసి బీసీ విద్యార్థులు విద్యాపరంగా ఎంతో ఉన్నత స్థానంలో ఉన్నారంటే అది టైగర్ కృష్ణయ్య పోరాట ఫలితమే. జాతీయస్థాయిలో ఎన్నో ఉద్యమాలు. పోరాటాలు. చేసిన ఉద్యమ సూర్యుడు 50 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటలు చేసి సెంట్రల్ లో కులఘణన చేపట్టి బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పోరాడుతున్న టైగర్ ఆర్ కృష్ణయ్య కి భారతీయ జనతా పార్టీ తరఫున ఏకగ్రీవంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నిక చేసినందుకుగాను ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీకి మరియు తెలుగుదేశం పార్టీకి జనసేన పార్టీకి తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం తరఫున రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిగుర్ల శ్రీనివాస్ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపినారు

# రోడ్డు ప్రమాదంలో కార్మికునికి గాయాలు



కబురు న్యూస్, రామగిరి డిసెంబర్ 15
మండలంలోని సెంటినారి కాలనీకి చెందిన సాగర్ అనే సింగరేణి కార్మికుడు ఆదివారం ఉదయం ఏ ఎల్ పి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. ఏలిపిలో జనరల్ మజ్దూర్గా పనిచేసే సాగర్ విధులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తుండగా చెట్టును ఢీకొని ప్రమాదానికి గురయ్యాడు. ప్రమాదం జరిగిన సమయంలో చీకటి ఉండగా సాగర్ ను ఎవరు గమనించకపోవడంతో మూడు గంటల పాటు ఆలస్యంగా ఆసుపత్రికి తరలించగా ప్రస్తుతం అతను ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం.



# స్పిరిట్ లో ప్రభాస్ కి జంటగా సీతారామం హీరోయిన్..?



**కబురు సినిమా డిసెంబర్ 15..**

యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న చిత్రం "స్పిరిట్". ఈ సినిమాకి డాషింగ్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ దర్శకత్వం వహిస్తున్నాడు. టి-సీరిస్ బ్యానర్, భద్రకాళి పిక్చర్స్ బ్యానర్స్ పై సందీప్ రెడ్డి, ప్రముఖ సినీ నిర్మాత భూషణ్ కుమార్ కలసి నిర్మిస్తున్నారు. స్పిరిట్ లో ప్రభాస్ పవర్ ఫుల్ కాప్ రోల్ లో నటిస్తున్నాడు. దీంతో సందీప్ రెడ్డి పోలీస్ ఆఫీసర్ రియల్ లైఫ్ స్టోరీ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కిస్తున్నాడు. ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ కపుల్ సైఫ్ అలీ ఖాన్, కరీనా కపూర్ కూడా కీలకపాత్రల్లో నటిస్తున్నారు. అయితే ఈ స్పిరిట్ లో ప్రభాస్ కి జంటగా సీతారామం సినిమా ఫేమ్ మృణాల్ ఠాకూర్ నటిస్తున్నట్లు సమాచారం. అయితే మృణాల్ ఠాకూర్ కి సౌత్ లో కూడా మంచి ఫేమ్ ఉంది. దీంతో మృణాల్ ని సెలక్ట్ చేసినట్లు తెలుస్తోంది. అయితే మొదటగా ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక మందాన ని తీసుకోవాలనుకున్నప్పటికీ డేట్లు అడ్జస్ట్ కాకపోవడంతో మృణాల్ ని ఖాయం చేసినట్లు టాలీవుడ్ సినీ వర్గాలు చర్చించుకుంటున్నాయి.ఈ విషయం ఇలా ఉండగా ప్రస్తుతం స్పిరిట్ కి సంబందించిన మ్యూజిక్ కంపోజింగ్ పనులు జరుగుతున్నాయి. అయితే ప్రభాస్ ఇతర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. దీంతో వచ్చే ఏడాది ఫిబ్రవరిలో స్పిరిట్ షూటింగ్ లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. అయితే స్పిరిట్ సినిమాలో మరో పోలీస్ ఆఫీసర్ పాత్రలో హాలీవుడ్ హీరో డాంగ్ లీ కూడా నటిస్తున్నట్లు పలు రూమర్స్ వినిపిస్తున్నాయి. కానీ ఈ విషయంపై స్పిరిట్ చిత్ర యూనిట్ స్పందించలేదు.



# 2024 కాదు.. 2023లోనే నా పెళ్లి అయింది:

**కబురు సినిమా డిసెంబర్ 15..**

తన పెళ్లి గురించి తాజాగా ఓ ఆసక్తికర విషయాన్ని బయటపెట్టారు నటి తాప్సీ పన్ను . అందరూ అనుకుంటున్నట్లు తన వివాహం ఈ ఏడాదిలో జరగలేదని.. గతేడాదే అయిందని అన్నారు. తాజాగా ఓ ఆంగ్ల వెబ్‌సైట్ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ విషయాన్ని తెలియజేశారు."మా పెళ్లి గతేడాది డిసెంబర్‌లోనే జరిగింది. ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో రిజిస్టర్ మ్యారేజ్ చేసుకున్నాం. త్వరలోనే మా వివాహ వార్షికోత్సవం రానుంది. నేడు ఈ విషయాన్ని నేను బయటపెట్టకపోతే ఎవరికీ దీని గురించి తెలిసేది కాదు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాలకు సంబంధించి సరైన బ్యాలెన్స్ ఉండాలని మేము అనుకున్నాం. మన జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలు బయటపెడితే వృత్తిపరమైన విషయాలకు అది ఆటంకంగా మారుతుంది. అదేవిధంగా వర్క్ లైఫ్‌లో సక్సెస్ లేదా ఫెయిల్యూరే అధికంగా పర్సనల్ లైఫ్‌పై ప్రభావం చూపిస్తే లేనిపోని ఒత్తిడి ఎక్కువ అవుతుంది. అది మాకు ఏమాత్రం ఇష్టం లేదు. అందుకే వ్యక్తిగత విషయాలను మేము పెద్దగా బయటకు చెప్పం. డిసెంబర్‌లో పెళ్లి తర్వాత ఆత్మీయులు, సన్నిహితుల కోసం ఉదయ్‌పుర్‌లో సంప్రదాయబద్ధంగా పెళ్లి చేసుకున్నాం. ఆత్మీయులను మాత్రమే పెళ్లికి ఆహ్వానించాం. అంతేకానీ దాని గురించి బహిరంగ ప్రకటన చేయలేదు. అందువల్లనే మా పెళ్లిని అందరూ సీక్రెట్ మ్యారేజ్ అనుకున్నారు" అని తాప్సీ తెలిపారు.డెన్మార్క్ బ్యాడ్మింటన్ ప్లేయర్ మథియాస్ బోతో తాప్సీ గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నారు. దాదాపు పదేళ్ల నుంచి అతడితో రిలేషన్‌లో ఉన్నట్లు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. దక్షిణాది నుంచి బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన తొలినాళ్లలో అతడితో పరిచయం ఏర్పడిందని, నాటి నుంచి ఆ బంధం కొనసాగుతున్నట్లు స్పష్టం చేశారు. ఇరు కుటుంబాల పెద్దల అంగీకారంతో ఈ జంట వైవాహిక బంధంలోకి అడుగుపెట్టింది. ఈ ఏడాది మార్చి 23న ఉదయ్‌పుర్‌లో పెళ్లి జరిగింది. దీనికి సంబంధించిన ఓ వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది. తన పెళ్లికి సంబంధించిన ఫొటోలను ఆమె అధికారికంగా సోషల్‌మీడియాలో షేర్ చేయలేదు.

# సూర్యకు జోడీగా త్రిష





**కబురు సినిమా డిసెంబర్ 15..**

'మౌనం పేసియాదే', 'ఆరు' చిత్రాలతో హిట్ జోడీ అనిపించుకున్నారు తమిళ కథానాయకుడు సూర్య, త్రిష. మళ్లీ వీళ్లిద్దరి కాంబినేషన్‌లో ఎప్పుడెప్పుడు సినిమా వస్తుందా? అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఓ తీపి కబురు వినిపించింది చిత్రబృందం. ప్రస్తుతం సూర్య తన 45వ చిత్రం కోసం దర్శకుడు ఆర్జే బాలాజీతో చేతులు కలిపిన సంగతి తెలిసిందే. తాజాగా ఇందులో కథానాయికగా త్రిష ఎంపికైనట్లు తెలుపుతూ..ఇన్‌స్టా వేదికగా ఫొటోను పంచుకుంది చిత్రబృందం. ఆధ్యాత్మిక అంశాలతో ముడిపడి ఉన్న యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతున్న ఈ చిత్రాన్ని డ్రీమ్ వారియర్స్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. వచ్చే ఏడాది ద్వితీయార్ధంలో విడుదల కానుందీ చిత్రం. మరి రెండు దశాబ్దాల విరామం తర్వాత కలిసి నటిస్తున్న ఈ హిట్ జోడీ హంగామా ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్‌తో కలిసి..



**కబురు సినిమా డిసెంబర్ 15..**

కథానాయకుడు, నిర్మాత మంచు విష్ణు కొత్త ప్రయాణాన్ని ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. తరంగ వెంచర్స్ పేరుతో ఆయన మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్ టెక్నాలజీ రంగంలోకి అడుగు పెట్టనున్నారు. 50మిలియన్ డాలర్ల నిధులతో ఏర్పాటు చేస్తున్న ఈ టెక్ ఫండ్ సంస్థలో ప్రముఖ హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ కూడా ఓ భాగస్వామిగా ఉండేందుకు సుముఖంగా ఉన్నట్లు విష్ణు శనివారం ప్రకటించారు. దీనికి సంబంధించిన చర్చలు ప్రస్తుతం తుది దశలో ఉన్నాయని.. త్వరలోనే శుభవార్త వింటారని తెలిపారు."భారత్, డెలావేర్‌లో రిజిస్టర్ చేసిన ఈ ఫండ్ వినోద పరిశ్రమలోని స్టార్టప్‌లకు ఆర్థిక మద్దతుతో పాటు వ్యూహాత్మక మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. ఇది మీడియా, వినోద రంగ భవిష్యత్తును పునర్నిర్మించడానికి ఒక ముఖ్యమైన అడుగు. సృజనాత్మకతను సాంకేతికతతో కలపడమే దీని ముఖ్య లక్ష్యం" అని మంచు విష్ణు వెల్లడించారు. ఈ తరంగ వెంచర్స్ చిత్రసీమకు అవసరమయ్యే కొత్త టెక్నాలజీపై పెట్టుబడులు పెట్టనుంది. ఓటీటీ వేదికలు, యానిమేషన్, గేమింగ్, బ్లాక్ చెయిన్, ఏఆర్, వీఆర్, ఏఐ లాంటి సాంకేతికతల కోసం ఆర్థిక తోడ్పాటును అందించనుంది. ఈ వెంచర్స్‌లో మంచు విష్ణుతో పాటు ఆది శ్రీ, ప్రద్యేమన్ ఝూలా, వినయ్ మహేశ్వరి, దేవేశ్ చావ్లా, సతీశ్ కటారియా తదితరులు భాగస్వాములుగా ఉండనున్నారు.

# ప్రేక్షకుడే స్టార్.. నేను దర్శకుడిని మాత్రమే!

**కబురు సినిమా డిసెంబర్ 15..**



పాన్ ఇండియా అంటూ ఇప్పుడు మాట్లాడుకుంటున్నాం కానీ... 90 దశకంలోనే ఆ ట్రెండ్ రుచి చూపించిన కథానాయకుడు ఉపేంద్ర. ఆయన చేసిన 'ఏ', 'ఓం', 'ఉపేంద్ర', 'ష్...' తదితర చిత్రాలు భాషతో సంబంధం లేకుండా ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తించాయి. కన్నడలోనే ఆయన సినిమాలు చేసినా ఇతర భాషల్లోనూ స్టార్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగులో నేరుగా సినిమాలు చేసి ప్రేక్షకులకూ చేరువైన ఆయన కథానాయకుడిగా నటిస్తూ... చాలా కాలం తర్వాత స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించిన చిత్రం 'యూఐ'. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకొస్తున్న సందర్భంగా ఉపేంద్ర శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో ముచ్చటించారు. ఆ విషయాలివీ...

"పాన్ ఇండియా ట్రెండ్... భారీ సినిమాల రూపకల్పన చిత్ర పరిశ్రమలకు మేలు చేస్తుంది. అయితే అన్నీ భారీ సినిమాలే కాదు... పరిమిత వ్యయంతోనూ సినిమాలు రూపొందాలి. అప్పుడే పరిశ్రమకి మరింత మేలు జరుగుతుంది". కథతో సంబంధం ఉంది. అదేమిటన్నది సినిమా చూశాక ప్రేక్షకులకు అర్థమవుతుంది. చిన్నప్పటి నుంచి మనం ఏ ఫర్ అనగానే యాపిల్ అనే అంటాం. ఎందుకంటే అదే మనకు నేర్పించారు. అలా కాకుండా ఏ అక్షరంతో ఏమేం రాయొచ్చో అవన్నీ ఊహించుకోండని చెప్పి ఉంటే మనం ఆలోచించి రకరకాల జవాబులు చెప్పేవాళ్లం కదా. నా సినిమా పేర్లు అలా అలాగే ఉంటాయి. 'అసలు ఈ పేరు వెనక అంతరార్థం ఏమై ఉంటుందా?' అని ప్రేక్షకులు రకరకాలుగా ఆలోచించుకునేలా పేర్లు పెడతుంటా. ఈ పేరుకి అర్థం ఇదే కదా అంటూ వాళ్లే డీకోడ్ చేసి నాకు చెబుతుంటారు. ప్రేక్షకులు, సినిమా పరస్పరం మాట్లాడుకోవాలనేదే దీనివెనక ఉద్దేశం. నా కథలు కూడా అలాగే ఉంటాయి.

**మన భవిష్యత్తు ఇలా ఉంటుందని చెప్పబోతున్నారా? భవిష్యత్తు కథతో ఇటీవలే 'కల్కి2898ఏడీ' కూడా వచ్చింది కదా...**

మన భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పడానికి నేనేమీ జ్యోతిష్యుడిని కాదు! (నవ్వుతూ). ఒక రూపకంలా చెప్పిన కథ ఇది. వ్యంగ్యం ఉంటుంది. మీరు ప్రస్తావించినట్టుగా ఆ సినిమాతో పోల్చాలంటే... 'అది మైథలాజికల్ కల్కి అనుకుంటే, ఇది సైకలాజికల్ కల్కి' అంటాను. చాలా మంది బయట జరిగిన కథల్ని, వాళ్లకు అనుభవంలోకి వచ్చిన కథల్ని చెబుతుంటారు. నేను మాత్రం బయట కథల్ని కాకుండా, మన లోపల నిగూఢమై ఉన్న కథల్ని చెప్పేందుకు ప్రయత్నిస్తుంటా. మనందరి ఆలోచనలు ఒకేలా ఉంటాయి, నా చుట్టూ ఉన్నవాళ్లతో మాట్లాడుతూ తెలుసుకున్న విషయమదే. ఆ ఆలోచనల్ని కథలుగా మలిచినప్పుడు అవి అందరి కథలు అవుతుంటాయి. నేను సినిమా తీస్తున్నప్పుడు ప్రేక్షకుడే అసలైన స్టార్, నేను కేవలం దర్శకుడినే. అందుకేనేమో నా సినిమాలు ప్రేక్షకుడితో మాట్లాడుతుంటాయి, వాళ్లలో ఆలోచన రేకెత్తిస్తుంటాయి.

**ప్రేక్షకుల్ని ఆలోచింపజేయడమే మీ సినిమాల లక్ష్యమా?**

థియేటర్‌కి ప్రేక్షకుడు వచ్చేది వినోదం కోసమే. వాళ్లు కోరుకునే వాణిజ్యాంశాలన్నీ నా సినిమాల్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటుంటా. అయితే మనం చాలాసార్లు సమస్య గురించే మాట్లాడతాం కానీ, పరిష్కారం గురించి ఆలోచించం. పరిష్కారం ఇక్కడే ఉంది, ఆలోచించండని చెప్పడానికి నేను ప్రయత్నం చేస్తుంటా. అది కొద్దిమంది అర్థం చేసుకుని ఆలోచిస్తుంటారు. ఇంకొంతమంది సరదాగా సినిమాని ఆస్వాదించి వెళ్లిపోతుంటారు. ఈ సినిమా విషయానికే వస్తే చూడటానికి ఓ మంచి కమర్షియల్ కథ. విజువల్‌గా, మ్యూజికల్‌గా అందరికీ ఓ కొత్త అనుభూతిని పంచుతుంది. కొంచెం లోతుగా కథలోకి వెళ్లి ఆలోచిస్తే మరో పార్శ్వం కనిపిస్తుంది. ఇంకా లోతుగా వెళితే ఓ రాజకీయ కోణం, ఇంకొంచెం వెళితే ఓ తాత్విక కోణం కనిపిస్తాయి. ఈ కథతో చాలా విషయాల్ని ప్రయత్నించా. ప్రేక్షకులు ఎలా స్పందిస్తారో చూడాలి. ఈ సినిమా ఇంత భారీ స్థాయిలో రూపొందడంలో నిర్మాతలు, సాంకేతిక నిపుణుల సహకారం చాలా ఉంది. అందరూ వ్యక్తిగతంగా తీసుకుని ఈ సినిమాని చేశారు. మా ప్రచార చిత్రాలు చూసి ఆమిర్‌ఖాన్ పిలిచి మరీ మా సినిమా గురించి మాట్లాడారు. అదంతా ఆయన గొప్పతనం.

**ఈమధ్య సినిమాల్ని కొనసాగించడం ఓ ట్రెండ్ కదా. ఈ సినిమాకి రెండో భాగం కూడా ఉంటుందా?**

ఈ సినిమా చూసిన తర్వాత ప్రేక్షకులు రెండో భాగం కూడా చేయాలంటే అప్పుడు ఆలోచిస్తా. నా కథల్ని రెండు భాగాలుగా తీయాలనే ఆలోచన నాకు ఎప్పుడూ ఉండదు. ఎప్పటికప్పుడు కొత్త కథలు చెప్పాలని ఉంటుంది.

**రజనీకాంత్‌తో కలిసి 'కూలీ' సినిమాలో నటిస్తున్నారు. ఆ అవకాశంపై మీ అభిప్రాయం?**

రజనీకాంత్‌కి నేను ఏకలవ్య శిష్యుడిని. ఆయనతో సినిమా అవకాశం రావడంతో నా జీవిత కల నెరవేరిన అనుభూతి కలిగింది.

Printed & Published and owned by K. Shiva Kumar Goud, Printing at Srinika Printers, Railway Kaman Track, Sony Function Haal Road, Nizamabd.(TS). Editor: K. Shiva Kumar Goud. Registration No. APTEL/1999/00110/, kaburueveningdaily9106@gmail.com